
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబ్‌నగర్
గురువారం 3, ఆగస్టు 2017, పేజీలు 20



ప్రభుత్వ ఆస్పత్రుల్లో

మెరుగైన వైద్య సేవలు

- అమ్మఒడి, కేసీఆర్ కిట్ పథకాలకు అనూహ్య స్పందన
- నాలుగు నెలల్లో 5,187 కాన్పులు
- 15 పీహెచ్‌సీలలో డెలివరీ రూంల అప్‌గ్రేడ్
- డీఎంహెచ్‌వో డాక్టర్ హరిశ్చంద్రారెడ్డి



20

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల విడుదల

20



మళ్లీ రగులుకున్న కాలుష్య కుంపటి

11

కాలుష్య భూతం రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ సమీపంలోని బిలాస్‌రైక స్పాంజ్ ఐరన్ పరిశ్రమ మళ్లీ కుంపటిని రగిల్చింది. పరిశ్రమ మూత పడిందని ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్న ప్రజల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. ఈ పరిశ్రమ వెదజల్లే కాలుష్యంతో తాము రోగాల బారిన పడుతున్నామని, పిల్లల్లో ఎదుగుదల లోపిస్తోందని, మహిళలకు గర్భం నిలవడం లేదని, నీటిపై పొగ తెట్టెలు తెట్టెలుగా పేరుకుంటోందని, పంటలు పండడం లేదని బాధిత గ్రామాల ప్రజలు ఉద్యమించడంతో దానిని మూసెయ్యాలని కాలుష్య నియంత్రణ మండలి మే 6న ఆదేశాలిచ్చింది. దాంతో రెండు నెలల పాటు మూసేశారు. తాజాగా జూలై నాలుగున తిరిగి నిర్వహించుకునేందుకు ఉత్తర్వులివ్వంతో ఆయా గ్రామాల్లో అలజడి రేగింది. ఏ నిబంధనలనైతే పాటించడం లేదని పరిశ్రమను మూసెయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారో.. వాటిని ఇప్పటికీ పాటించడం లేదని, అలాంటప్పుడు మళ్లీ నడుపుకునేందుకు అనుమతులు ఎలా ఇస్తారని కాలుష్య ప్రభావిత గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.


- మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి

ఆంధ్రజ్యోతి నిఘా




పరిశ్రమ నుంచి వెలువడుతున్న పొగ

- నిబంధనలకు విరుద్ధంగా ఉన్నదని బిలాస్‌రైక స్పాంజ్ ఐరన్ పరిశ్రమను మేలో మూయించిన పీసీబీ
- నిర్వహణకు జూలై 4న ఉత్తర్వులు
- రాత్రిపూట రహస్యంగా నడుపుతున్న నిర్వాహకులు
- ఇదేం ఘోరమని ఆవేదన చెందుతున్న రంగారెడ్డిగూడ వాసులు
- పొగతో ఇబ్బందులు
- జనావాసానికి కిలోమీటర్ దూరంలో ఉండాలనే నిబంధన ఉల్లంఘన
- కాలుష్యంతో గతంలో వ్యాధుల బారిన ప్రజలు
- మూసేయించేందుకు ఎందాకైనా పోరాడతామంటున్న గ్రామస్థులు



బిలాస్‌రైక స్పాంజ్ ఐరన్‌పరిశ్రమ



ట్రాఫిక్ ఉల్లంఘనలకు చెక్

- రూల్స్ ఎన్ని సార్లు ఉల్లంఘిస్తే అన్ని పాయింట్లు
- డ్రంకెన్ డ్రైవ్, చైన్ స్నాచింగ్, ప్రమాద మరణాలకు ఐదేసి చొప్పున కేటాయింపు
- 12 పాయింట్లు దాటితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు

వార్త 10లో..



పెళ్లికి వెళ్లి వస్తుండగా

ట్రాక్టర్ బోల్తా

- చిన్నారి మృతి
- 18 మందికి గాయాలు
- కోయిలకొండ మండలం పారుపల్లి వద్ద ఘటన
- డ్రైవర్ నిర్లక్ష్యమే కారణం

3

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

రూ.125లకే విద్యుతX కనెక్షనX

- విద్యుత్ వృథా ఆపితే.. ఉత్పత్తి చేసినట్లే..
- సిబ్బంది కొరత... అయినా సమర్ధవంతగా సేవలు
- రూరల్ ఏడీఈ శ్రీనివాసులు



పాలమూరు:దీనX దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ యోజన (డీడీ యూజీవై)ద్వారా గ్రామీణ ప్రజలు అందరు కేవలం రూ.125లు విద్యుతX సంస్థ పేరుమీద డీడీ చెల్లిస్తే నేరుగా ఇం టి కనెక్షనX ఇస్తా మని రూరల్ ఏడీఈ వి.శ్రీనివాసులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా దారిద్రరేఖకు దిగువన ఉన్న పేద లందరికి, తెల్లరేషనX కార్డు దారులందరికి ఈ సౌకర్యం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ఎస్సీ, ఎస్టీలకు 50యూనిట్ల వరకు ఉచితంగా విద్యుతX ను అందించనున్నట్లు తెలిపారు. రెండు బల్బులు, రెండు ప్యాన్లు ఏర్పాటు చేసుకోవచ్చు. రోజు 9గంటల విద్యుతX ను ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వానికి రైతులు సహకరించాలి. విద్యుత్‌ను కేవలం అవసరాలకోసమే వాడుకుంటే భవిష్యత్ తరాలకు మేలు చేసినవారమవుతాం అంటున్నరూరల్ ఏడీఈ శ్రీని వాసు లు ...విద్యుత్‌శాఖలో ఎలాంటి సేవలందిస్తున్నారోనని ఆంధ్రజ్యోతి అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

రూరల్ ఏడీఈ పరిధి ఎంతవరకు ఉంది..?

కన్‌స్ట్రక్షన్ అండ్ ఆపరేషన్(సిఅండ్‌ఓ)పరిధి పట్టణం, రూరల్ ప్రాంతాలను కేటాయించారు. పట్టణంలోని జేజేఆర్ గార్డెన్, ఎనుగొండ, ఎస్‌వీఎస్ ఆసుపత్రి, హౌసింగ్‌బోర్డు, క్రిస్టియన్‌పల్లి, పాలకొండ, అప్పన్నపల్లి, బోయపల్లి, బండమీదిపల్లితోపాటు ఎదిర, దివిటిపల్లి, అంబట్‌పల్లి, మయూరి నర్సరీ, తిరుమలహిల్స్, దొడ్డలోనిపల్లి, తిమ్మసానిపల్లి, పిల్లలమర్రి, జైనల్లిపూర్, పత్తేపూర్, వెంకటాపూర్, అల్లిపూర్, ధర్మాపూర్, చౌదర్‌పల్లి, జమిస్తాపూర్, బొక్కలోనిపల్లి, కోడూర్, తెలుగుగూడెం, రామచంద్రాపూర్, మాచన్‌పల్లి, పోతన్‌పల్లి, అప్పాయపల్లి, ఓబ్లాయ్‌పల్లి, కోటకదిర, మణ్యంకొండ, నర్సాపూర్ తదితర ప్రాంతాలు ఉన్నవి. వీటితో పాటు మహబూబ్‌నగర్ రూరల్ మండలం, హన్వాడ, నవాబ్‌పేట, కోయిల్‌కొండ, నవాబ్‌పేట మండలాలు రూరల్ పరిధిలోకి వస్తాయి.

గ్రామీణులకు ఎలాంటి సేవలందిస్తున్నారు.....?

డీడీయూజీవై(దీనX దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ యోజన)కింద గ్రామీణులకు కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన పథకాన్ని ప్రవేశపెట్టింది. గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్‌పీటీసీలు, ఎంపీపీలకు ఈ పథకం గురించి తెలియజేసినం. తెల్లరేషనX కార్డు దారులు అందరు ఈ పథకంలో కేవలం రూ.125లు విద్యుతX సంస్థకు డీడీ చెల్లిస్తే మా శాఖ నుంచే పోల్స్ వేసుకుని, వైరు గుంజటం, ట్రానX్స ఫార్మర్ ఏర్పాటు చేసి ఇంట్లో విద్యుతX ను అందజేస్తాం. వాడుకున్న విద్యుతX కు ప్రతినెల బిల్లు చెల్లించాలి.

ఎన్ని 33/11కేవీ సబ్‌స్టేషన్లు, డీటీఆర్‌లతో సేవలందిస్తున్నారు..?

మాచన్‌పల్లి, కోడూర్, క్రిస్టియన్‌పల్లి, ఎదిర, ఎస్‌వీఎస్, బోయపల్లి, నవాబ్‌పేట, కారుకొండ, తీగలపల్లి, వాకిరేవు, పోమాల్, కొలూరు, హన్వాడ, టంకర, వేపూర్, కోయిల్‌కొండ, పారుపల్లి, శేరివెంకటాపూర్, సంగినేనిపల్లి, అంబగపట్నంతదితర ప్రాంతాల్లో 33/11కేవీ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. కొత్తగా నందికపుల, కూచూరు, బండ మీదిపల్లి తదితర చోట్ల సబ్‌స్టేషన్లు నిర్మాణంలో ఉన్నాయి. డీటీ ఆర్‌లు రూరల్ పరిదిలో - 1634, నవాబ్‌పేట - 1014, కోయిల్‌కొండ - 1359, హన్వాడ - 1852, మొత్తం కలిపి 5,859 డిస్ట్రిబ్యూషనX ట్రానX్స్‌ఫార్మర్ ఎక్సిస్టింగ్స్ ఇనX వైరియస్ ఆపరేషనX సెక్షనX , సబ్‌డివిజనX పరిదిలో విద్యుత్ సేవలు అందిస్తున్నాం.

వందరోజుల ప్రణాళికలో పనులు ప్రారంభిస్తున్నారా..?

వందరోజుల ప్రణాళికలో వీధిలైట్లకు ప్రత్యేక వైర్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను తయారు చేశాం, తొందరలో పనులు ప్రారంభించి పూర్తి చేస్తాం. ఇప్పటికే 4000వరకు ఇంటర్‌పోల్స్‌ను ఆరు నెలల్లో పూర్తి చేశాం.

ఎంతమంది సిబ్బందితో సేవలందిస్తున్నారు..?

సుమారు లక్షలోపు సర్వీసు(63,529) కనెక్షన్లు ఉన్నాయి. దానికి సరిపడా సుమారు వంద వరకు సిబ్బంది ఉండాలి. ఏఈలు, సబ్‌ఇంజనీర్స్, లైన్‌ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్, అసిస్టెంట్ లైన్‌మెన్, జూనియర్ లైన్‌మెన్‌లు(మొత్తం 60మంది) మాత్రమే ఉన్నారు. 33/11 కేవీ సబ్‌స్టేషనX్సలో 76మంది ఆపరేటర్లు పనిచేస్తున్నారు. సిబ్బందిని ఇవ్వమని పైఅధికారులకు తెలియజేసిప్పటికీ నియమించలేదు.

రిపేరు, తదితర వివరాలకు ఎవరిని సంప్రదించాలి..?

రూరల్ పరిదిలో కేవలం మా సిబ్బందిలో లైనX మెనX్స, ఏఈలను సంప్రదించాలి. మా పరిదిలో ఎలాంటి విద్యుత్ సమస్యలు వచ్చినా ఏఈలను ముందుగా సంప్రదించాలి.

వందల ఏళ్ల చరిత్ర కలిగింది

వెన్నఛేడ్ రామాలయం

● ప్రతి నిత్యం దీపధూప నైవేద్యాలు, భజన సంకీర్తనలతో వెలుగొందుతున్న ఆలయం



వెన్నఛేడ్‌లో చెరువు గట్టుపై సీతారాములక్ష్మణ్‌ల మూలవిరాట్ విగ్రహాలు


గండీడ్:వందల సంవత్సరాల చరిత్ర కలిగిన నేటికి చెకుక చెదరకండా నిత్య పూజలతో వెలుగొందుతూ భక్తులు కొరిన కోరికలు తీర్చే దేవుడుగా ఆలయం అభివృద్ధి చెందుతుంది. వెన్నచేడ్ రామాలయం మం డలంలోని గ్రామంలో ఈ ఆలయాన్ని ఒక పెద్ద చెరు వు ఆ చెరువు గట్టుపై ఉండడంతో ఆలయం ఎంతో అందాలను తిలకించే దేవాలయంగా కనువిందు చేస్తుంది. ఈ ఆలయానికి పురాణాలను పూర్వికులు ఇచ్చిన సమాచారం బట్టిచూస్తే గత 400 వందల సంవత్సరాల క్రితం రాజుల కాలంలో ఇక్కడ రాజుల కోట ఉండింది. అక్కడ అక్కడ కోటకు చుట్టు ప్రహరి గోడ ఉన్న సమయంలో అందులో రామాలయం ఉంది. గత రజాకుల పాలనలో అక్కడ ఒక పెద్ద చెరువుగా ఏర్పాటు చేసి ఆచెరువు కట్టకు కోటకు ఉన్న రాయినంతటిని తీసికట్టకు నిర్మించారు. కాని ఆలయం మాత్రం చెక్కు చెదరకుండా ఉండిపోయింది. అప్పట్లో కూడ నిత్య పూజలు చేసేవారు దాన్ని ప్రస్తుతం కూడ గ్రామస్తులంతా గ్రామానికి కొలిచే దేవునిగా భావించి ప్రతినిత్యం ధూప దీపా నైవేద్యాలతో పూజిస్తారు. ఇక సోమ శనివారాల్లో భజనలు, అన్నదానాలు వంటివి నిర్వహిస్తున్నారు. శ్రావణ మాసంలో ప్రతినిత్యం పూజలతో నిర్వహిస్తూ భజనలు, అన్నదానం వంటివి నిర్వహిస్తారు. దీంతో ప్రతి సంవత్సరం శ్రీరామనవమికిస్వామి వారి కల్యాణం అంగరంగ వైభ వంగా నిర్వహించడమే కాక 3 రోజులు బ్రహ్మత్సవాలు నిర్వహిస్తారు. ఇక్కడి విశేషంగా జనం వస్తారు.

● దేవాయలం అభివృద్ధికి కృషి చేస్తా : బి.గోపాల్ సర్పంచX వెన్నఛేడ్



గ్రామానికి గొప్పగా వెలసిన దేవాలయంలో అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తూ ఉత్సవా లను ఘనంగా నిర్వహిస్తారు. ఇవేమి కాక గ్రామంలోని దేవా లయంలు అభివృద్ధికి ప్రతి నిత్యం సహకరిస్తూ వస్తున్నారు. మున్ముందువీటి అభివృ ద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తాం.

● గ్రామంలో అధికంగా దేవాలయాలు ఉన్నాయి: అచ్యుతారెడ్డి వెన్నఛేడ్



మండలంలోనే ఏగ్రామంలో లేనివిధగా మా గ్రా మంలో సుమారు 24 దేవాలయాలు ఉన్నాయి. వీట న్నింటిలో ప్రతి నిత్యంప్రజలు పూజలు నిర్వహిస్తుంటారు. దీంతో మా గ్రామంలో అందరికి ఎప్పుడు మంచే జరుగుతుంది. ప్రధానంగా రామాలయం గ్రామ చెరువుగట్టుపై ఉండడం మా గ్రామానికి వెలుగునిచ్చే దేవునిగా కొలుస్తాం.

● దేవాలయంతో గ్రామంలో భక్తి భావం ఎక్కువ: బోయిని రాములు ఉపాధ్యాయుడు



కొత్త దేవాలయాలు అధికంగా గ్రామస్థుల సహ కారంతో నిర్మించాం. దీంతో ప్రతి ఒక్కరిలో భక్తి ఎక్కు వగా ఉంది. ప్రస్తుతం శ్రావణ మాసంలో ప్రతి నిత్యం ఉద యం సాయంత్రం సమ యాలలో భక్తి గీతాలతో గ్రామం మారుమ్రోగుతుంది.

వైభవంగా బాసాంజనేయ విగ్రహా పునర్‌ప్రతిష్ఠ



ఆంజనేయస్వామిని అలంకరించిన దృశ్యం

కొత్త పేట(హన్వాడ)కొత్తపేట గ్రామంలోబుధవారం శ్రీ బాసాంజనేయ స్వామి విగ్రహ ఆలయ ప్రతిష్ట ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మూడు రోజుల పాటు గ్రామంలో హోమాలు, పూజలు నిర్వహించి విగ్రహాన్ని పునర్‌ప్రతిష్టించారు. సోమ మంగళవారాల్లో ఆంజనేయస్వామిని ధాన్యం, జలంలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం ప్రతిష్టించి ఉత్సవాలు కొనసాగించారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని భజనలు చేశారు. ఉపవాసాలతో పూజలు చేశారు. హ్లీ కేంద్రానికి చెందిన పూజారులు పాల్గొని హోమాలు, వ్రతాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన దాతలు ఆలయ పునర్మిణ పనులు చేపట్టగా గ్రామస్థులంతా చందాలతో ప్రతిష్ట ఉత్సవాలు కొనసాగించారు. గ్రామ సర్పంచX తిరుపతమ్మ, వైస్ ఎంపీపీ దస్తయ్య, ఆలయ కమిటి చైర్మెనX లు, సభ్యులు వెంకటయ్య, చెన్నయ్య, శ్రీనివాసులు, వర్షానాయక్, అంజిలయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం



భజనలు చేస్తున్న భక్తులు



సమావేశంలో మాట్లాడుతున్న కేఎస్ రవికుమార్

వృత్తి విద్యతో బంగారు భవిష్యత్తు

- జేపీఎన్ ఈసీ చైర్మన్ కేఎస్ రవికుమార్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: వృత్తి విద్యలో ప్రతిభ చూపితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని జేపీఎన్ ఈసీ చైర్మన్ కేఎస్ రవికుమార్ అన్నారు. బుధవారం కళాశాల ఆవరణలో మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రవికుమార్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ఇంటర్ విద్యకు, వృత్తి విద్యలకు చాలా వ్యత్యాసం ఉంటుందని అన్నారు. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలన్నారు. విద్యా పరమైన అంశాలు, సహపాఠ్య అంశాలు, ప్లేస్‌మెంట్ శిక్షణ ఇలా అన్ని విభాగాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. ఇంజనీరింగ్‌లో చేరిన తరువాత నైపుణ్యాలను మెరుగుపరుచుకుని నాలుగో ఏడాది క్యాంపస్ సెలెక్షన్ లో ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో చదవాలని సూచించారు. నాలుగేళ్లు కష్టపడి చదివితే నలభైఏళ్ల జీవితం బంగారుమయం అవుతుందని గుర్తు చేశారు. తమ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు అనునిత్యం పరిశీలనాత్మక ధోరణిలో ఉండాలని సూచించారు. కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు 1,600 మంది వివిధ దేశాలలో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని రవికుమార్ గుర్తుచేశారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి వెంకట రామారావు, ప్రిన్సిపల్ డాక్టర్ మురళి, అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెళ్లికి వెళ్లి వస్తుండగా
ట్రాక్టర్ బోల్తా

- చిన్నారి మృతి
- 18 మందికి గాయాలు
- కోయిలకొండ మండలం పారుపల్లి వద్ద ఘటన



ప్రమాద స్థలంలో బోల్తా పడ్డ ట్రాక్టర్



మృతి చెందిన మౌనిక

కోలయికొండ రూరల్: పెళ్లికి వెళ్లి వస్తుండగా ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడడంతో బుధవారం ఒక చిన్నారి మృతి చెందింది. పలువురికి గాయాలయ్యాయి. ధన్వాడ మండలం చెర్లపల్లి తండాకు చెందిన గిరిజనులు హన్వాడ మండలం కొత్తపేట తండాకు ఏపీ 22 ఏఎస్ 4043 నంబర్ గల ట్రాక్టర్‌లో పెళ్లికి వెళ్లారు. వివాహం అనంతరం తిరుగు ప్రయాణం అయ్యారు. కోయిలకొండ మండలం పారుపల్లి గ్రామం వద్ద డ్రైవర్ రాజునాయక్ నిర్లక్ష్యం వల్ల ట్రాక్టర్ అదుపు తప్పిబోల్తా పడింది. ప్రమాదంలో మౌనిక(5) అక్కడిక్కడే మృతి చెందింది. 18 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. పరిస్థితి ఆందోళనకరంగా ఉన్న ప్రమీళ, లలిత, జబిలిబాయి, జయమ్మ, సీతమ్మలను జిల్లా ఆస్పత్రికి తరలించారు. మిగతా వారిని అంబులెన్స్‌లలో తీసుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.



ప్రమాద స్థలంలో క్షతగాత్రులు

ఇళ్లకు ఇళ్లు, భూమికి భూమి ఇవ్వాలి



ఉదండాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మల్లురవి

- ఎకరాకు రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల పరిహారం చెల్లించాలి
- ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్లురవి

జడ్చర్ల: ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు ఇళ్లకు ఇళ్లు, భూమికి భూమి ఇవ్వడంతో పాటు ఎకరాకు రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల పరిహారం చెల్లించాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లురవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా జడ్చర్ల మండలంలో నిర్మిస్తున్న ఈ రిజర్వాయర్ నిర్వాసితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని బుధవారం వల్లూరు, ఉదండాపూర్ గ్రామాల్లో సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ ప్రాజెక్టులను నిర్మించే కాంట్రాక్టర్లకు ప్రతిపాదనలు పెంచుతూ బడ్జెట్ పెంచే ప్రభుత్వం, రైతులకు ఇచ్చే పరిహారాన్ని పెంచడంలో అభ్యంతరమేంటని ప్రశ్నించారు. ఇళ్లు, భూమి సర్వం కోల్పోయి రోడ్డు మీదపడుతున్న నిర్వాసితులకు ప్రభుత్వం ఎంత చేసినా తక్కువేనన్నారు. నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు చూపిన అధికారులు లేఔట్‌లను ఎందుకు చూపించడంలేదని ప్రశ్నించారు. వారి పక్షాన పోరాటం చేసేందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతిపక్ష పార్టీలన్నింటితో త్వరలోనే రైతు రణభేరీ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. సభలో టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి డీకే అరుణ, టీటీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ, రేవంత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం కాబట్టే తమ గోడును ముఖ్యమంత్రికి చెప్పుకునేందుకు వెళ్లిన నిర్వాసితులకు ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదన్నారు. సమావేశంలో నాయకులు మాలిక్ షాకీర్, నిత్యానందం, జనార్దన్‌రెడ్డి, గోప్లాపూర్ యాదయ్య, రామాంజనేయులు, రాజేందర్‌గౌడ్, రేణుక, సాయిరెడ్డి, రాంప్రసాద్‌లతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

గొర్రెల వైద్యం కోసం
100 మొబైల్ వ్యాన్లు

- ప్రతి గొర్రెకు జియో ట్యాగింగ్ చేయాలి
- చేప పిల్లల పంపిణీకి చెరువులు, కుంటల వివరాలు సేకరించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

మహబూబ్‌నగర్, కలెక్టరేట్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం కొనసాగుతుందని, గొర్రెలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ఈనెల 15న నుంచి 100 మొబైల్ వ్యానులు వైద్య సేవలు అందిస్తాయని పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం ఆయన హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ప్రతి గొర్రెకు జియో ట్యాగింగ్ చేయాలని తెలిపారు. మేతకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా స్టైలో రకం గడ్డిని పెంచేందుకు 184 మెట్రిక్ టన్నుల విత్తనాలు పంపిణీ చేశామని తెలిపారు. జిల్లాలో ఏమైనా లోటుపాట్లుంటే కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

ఈయేడాది 70 కోట్ల చేపపిల్లల పంపిణీ

మత్స్య కార్మికుల కోసం ప్రవేశపెట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంలో భాగంగా ఈయేడాది రాష్ట్రంలో 70 కోట్ల చేప పిల్లలను పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఇందుకు గాను నియోజకవర్గాల వారీగా చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని సూచించారు. ఆయా చెరువుల వద్దనే సొసైటీలతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. చేప పిల్లలను వదిలేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నాణ్యతపై అవగాహన కల్పించాలన్నారు. రిజర్వాయర్లు, చెరువులు, కుంటల్లో కొత్తనీరు వచ్చిన తర్వాతే చేప పిల్లలను వదలాలని సూచించారు. అనంతరం కలెక్టర్ రొనాల్డ్‌రోస్ మాట్లాడుతూ కోయిల్‌సాగర్ నుంచి నీటిని విడుదల చేయడం జరిగిందని, చేప పిల్లల పంపిణీకి ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. గొర్రెల పంపిణీకి లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశామని తెలిపారు. నిధుల విడుదలలో కొంత జాప్యం జరుగుతోందని, దాన్ని సరిచేయాలని కోరారు. సమీక్షలో సబ్ కలెక్టర్ కృష్ణాదిత్య, పశు సంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ దుర్గయ్య, మత్స్యశాఖ ఏడీ ఖాదర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రొనాల్డ్ రోస్, అధికారులు

బొట్టు పద్ధతిని పాటించాలి: వ్యవసాయాధికారి

హన్వాడ: పత్తి పంటకు తెల్లదోమ, పచ్చదోమ సోకకుండ బొట్టు పద్ధతిలో నివారణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి సూచించారు. బుధవారం హన్వాడ గ్రామంలో పత్తి పంటలను పరిశీలించారు. మోనోక్రోటోపాస్ మందును నీటిలో కలిపి కాండం వద్ద బొట్టులా పెడితే తెల్లదోమ, పచ్చదోమ సోకదని వివరించారు. రైతులు తక్కువ పెట్టుబడితో నివారణ చర్యలు తీసుకోవచ్చన్నారు. రైతులు అవగాహన చేసుకొని పిచికారి పద్ధతులను పాటించాలని ఆయన సూచించారు.

లక్షలు వెచ్చించినా..

నిరుపయోగమే..

- బస్సులు నిలుపని ఆర్టీసీ అధికారులు
- మంత్రి ఆదేశించినా బేఖాతరు
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు
- మందుబాబులకు అడ్డాగా మహ్మదాబాద్ కొత్తబస్టాండ్

గండీడ్: ప్రయాణికుల సౌకర్యార్థం ప్రభుత్వం లక్షలరూపాయలు వెచ్చించి బస్టాండ్‌ను నిర్మింస్తే నిరుపయోగంగా మారింది. దీంతో ప్రభుత్వ ధనం ఏటిలో పోసిన పన్నీరులా మారిపోయిందని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. మండల పరిధిలోని మహ్మదాబాద్ బస్టాండును కొన్ని సంవత్సరాల క్రితం సుమారు రూ. 50లక్షలకు పైగా నిధులు వెచ్చించి నిర్మించారు. కానీ ప్రారంభించిన కొన్నాళ్లకే నిరుపయోగంగా మారింది. దానితో బస్టాండు పలువురి మందుబాబులకు అడ్డాగా మారింది. కొందరికి వ్యాపార కేంద్రంగా మారింది. గ్రామం కూడా రోజురోజుకు విస్తరిస్తుండడంతో పాత బస్టాండు దగ్గర ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. గతంలో మంత్రి మహేందర్‌రెడ్డి కొత్తబస్టాండులో దేశనాయకుల విగ్రహాలను ఆవిష్కరించేందుకు రాగా కాలనీ వాసులు, ప్రయాణికులు బస్సులను ఇక్కడ నిలిపేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని ఇచ్చారు. దానితో స్పందించి ఆయన ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. కానీ ఇప్పటి వరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకోని రావాలని పలువురు కోరుతున్నారు.



మహ్మదాబాద్‌లో కంపచెట్ల మధ్య ఉన్న బస్టాండ్


మంత్రిని కోరినా లాభం లేదు



మా గ్రామంలోని బస్టాండును వినియోగంలోకి తీసుకురావాలని గతంలో మంత్రి మహేందర్‌రెడ్డి వచ్చినప్పుడు వినతిపత్రం అందించాం. వెంటనే ఆర్టీసీ అధికారులను ఆయన ఆదేశించారు. కానీ ఇప్పటి వరకు అధికారులు స్పందించలేదు. దీంతో ప్రయాణికులు వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

- ఎన్.వెంకటయ్యగౌడ్, ఉపాధ్యాయులు, మహ్మదాబాద్

వినియోగంలోకి తీసుకురావాలి



ప్రజల సౌకర్యార్థం కోసం నిర్మించిన బస్టాండును ఆర్టీసీ అధికారులు వినియోగంలోకి తీసుకువస్తే ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుంది. నిత్యం కాలనీ నుంచి వివిధ పనుల మీద వందలమంది రాకపోకలు సాగిస్తారు. అందుబాటు బస్టాండు ఉన్నా బస్సులు నిలుపకపోవడం ఆర్టీసీ సంస్థకే నష్టం.

- ఎన్.ఆంజనేయులు, వ్యాయామ ఉపాధ్యాయుడు, మహ్మదాబాద్

మహిళలకు ఎంతో మేలు



అందరికీ అందుబాటులో బస్టాండు ఉన్నా నిరుపయోగంగా ఉంది. దీనితో వ్యయప్రయాస తప్ప మరేమిలేదు. రాత్రి వేళల్లో పాత బస్టాండులో నుంచి ఇళ్లకు రావాలంటే భయాందోళనకు గురవుతున్నారు. సమీపంలోని బస్టాండ్‌ను వినియోగంలోకి తెస్తే ఎంతో మందికి మేలు జరుగుతుంది. దీనిపై అధికారులు దృష్టి సారించాలి.

- శ్రీదేవి, కాంట్రాక్టు ఉద్యోగి, మహ్మదాబాద్

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

పాడి అభివృద్ధికి కృషి

- పశువైద్యాధికారి రవికిరణ్



గండీడ్: మండలంలో పాడి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మండల పశువైద్యాధికారి రవికిరణ్ తెలిపారు. ఆయన 'ఆంధ్రజ్యోతి'కి మినీ ఇంటర్వ్యూ ఇచ్చారు.

మండలంలో ఎన్ని గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు ఉన్నాయి.?

మండల వ్యాప్తంగా 6వేల గేదెలు, 10వేల ఆవులు, 17 వేల మేకలు, 54వేల గొర్రెలు ఉన్నాయి.

గొర్రెల యూనిట్ల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి.?

మండల వ్యాప్తంగా 1353 యూనిట్ల దరఖాస్తులు వచ్చాయి. అందులో ప్రస్తుతం మొదటి విడతగా 94యూనిట్ల పంపిణీ చేశాం. మిగత వారికి పంపిణీ చేసేందుకు ఆయా రాష్ట్రాల్లో కొనుగోలు నిర్వహిస్తున్నాం.

సబ్సిడీ గొర్రెలను పలువురు గ్రామాల్లో విక్రయిస్తున్నారని ఆరోపణలున్నాయి. మీ దృష్టికి వస్తే మీ చర్యలేమిటి.?

ప్రభుత్వం అందించిన గొర్రెలను ఎవరైన విక్రయిస్తే కేసులు నమోదు చేయిస్తాం. వాటితో అభివృద్ధి చెందాలే తప్పా విక్రయించుకోవడానికి కాదు.

గొర్రెలను అందించేందుకు గొల్ల కురుమ వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలున్నాయి. దానికి మీరేమంటారు.?

ప్రభుత్వ ఆదేశాలతో గొల్లకురుమలకు సబ్సిడీ కింద గొర్రెలను అందిస్తున్నాం. కాని ఎవరి దగ్గర ఎలాంటి డబ్బులు వసూలు చేయలేదు. అలాంటివి అవాస్తవమైన మాటలు.

గండీడ్ మండల అధికారుల నంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

25 లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్ష ఫీజు చెల్లించాలని డీఈఓ సోమిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగంలో ఈనెల 25లోపు ఫీజుచెల్లించాలని సూచించారు. 6,7,8 తరగతులకు సంబంధించి ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు రూ. 60లు, 9,10 తరగతులకు సంబంధించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రూ.60లు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు రూ. 80లు చెల్లించాలని సూచించారు.

'4లోగా ప్రగతి నివేదికలు సమర్పించాలి'

మహబూబ్‌నగర్ కలెక్టరేట్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జరుపుకునే వేడుకలకు సంబంధించి ఆయా ప్రభుత్వశాఖల్లో జరుగుతున్న, అమలవుతున్న పథకాల ప్రగతి నివేదికలను ఈనెల 4లోగా సమర్పించాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఒక ప్రకటనలో సూచించారు. 4నసాయంత్రంలోగా జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయానికి నివేదికలను తెలుగు, ఇంగ్లీషులో వేర్వేరుగా సమర్పించాలన్నారు.

9న ఆడియో సెల్యులార్ ప్రారంభించనున్న కలెక్టర్

- జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి హరిశ్చంద్రారెడ్డి

మహబూబ్‌నగర్‌కలెక్టరేట్: జిల్లాలోని మరికల్, హన్వాడల్లోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటు చేసే ఆడియోసెల్యులార్‌ను ఈనెల 9న కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ప్రారంభిస్తారని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ హరిశ్చంద్రారెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టర్‌ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సమాజసేవలో భాగంగా ఈ విధానం ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ ధర్నా

మహబూబ్‌నగర్ రూరల్: కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని అందుకు ఇరురాష్ట్రాల ముఖ్యమంత్రులు మద్దతు తెలిపాలని చేస్తున్న రిలే నిరహార దీక్షలు బుధవారం కూడా చేపట్టారు. ఈ సందర్భంగా ఖాదరయ్య మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. నాయకులు శాంతయ్య, హన్మంతు, నర్సింహులు, అంజిబాబు, కృష్ణయ్య పాల్గొన్నారు.

అందరం భాగస్వాములమవుదాం: ఎంపీడీఓ

గుడిమల్లాపూర్(హన్వాడ): హరితహార కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఎంపీడీఓ నటరాజ్ పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం గుడి మల్లాపూర్‌లో హరితహారంపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అందరితో మొక్కలునాటుదాం. సంరక్షించుదామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కువమంది కూలీలు, రైతులున్నారని అందరు హరితహారంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇందు, గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

'పిల్లలను చదివించాలి'



ఎస్ఎంసీ సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ ఎం

టంకర(హన్వాడ): పిల్లలను తల్లిదండ్రులు చదివించాలని హెచ్ ఎం విశ్వనాథం కోరారు. టంకర పాఠశాలలో ఎస్ఎంసీ, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి విద్యనందిస్తున్నామని తల్లిదండ్రులు కూడా పిల్లలను ఇంటివద్ద చదువుకునేలా చూడాలన్నారు. ఉపాధ్యాయుల పని తీరును కూడా విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసీ కమిటి సభ్యులు అప్పుడప్పుడు పరిశీలించి సూచనలు చేయాలని కోరారు. కార్యక్రమంలో చైర్మన్ చెన్నయ్య, ఉపాధ్యాయులు రవీందర్ పాల్గొన్నారు.

బండమీదిపల్లిలో

చెత్త బుట్టల పంపిణీ

బండమీదిపల్లి (వీరన్నపేట): పట్టణంలోని బండమీదిపల్లి 19వ వార్డుల్లోని జంగళ్ గేరిలో బుధవారం స్థానిక కౌన్సిలర్ వి.లింగమయ్య, తడి, పొడి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను డ్రైనేజీల్లో పడేయకుండా తడిపొడి చెత్తను వేరు వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి బాధ్యతగా అప్పగించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది రాములు, ఆంజనేయులు, కేశవులు, రాజు, తదితరులు పాల్గొన్నారు.



బుట్టలను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhrajyothy

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటు న్నారా..
మాకు ఉప్పందించండి..

హన్వాడ	94411 66082
మహబూబ్‌నగర్ రూరల్	81067 53804
గండీడ్	96407 05466

వర్షం కోసం నేడు శివాలయంలో పూజలు

మహబూబ్‌నగర్ టౌన్: వర్షం కురువాలని పాలమూరు పట్టణంలోని కుమ్మర్‌వాడి, బండ్లగేరి, వీరన్నపేట తదితర ప్రాంతాలవాసులు పెద్ద శివాలయంలో గురువారం పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.శివుడికి మట్టికుండలతో నీళ్ల తెచ్చి అభిషేకం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



మహబూబ్‌నగర్

తిరుమల	ఫిదా
బాలాజీ	గౌతమ్ నంద
వెంకటాద్రి	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర గోల్డ్	నిన్నుకోరి..
శ్రీనివాస	వాసూకి
మహేశ్వరి	అర్ధరాత్రి హత్యలు
శ్రీకృష్ణ	ముబారకX

6న గణేష్ ఉత్సవ కమిటీ సమావేశం

మహబూబ్‌నగర్ టౌన్: గణేష్ పర్వదినాన్ని పురస్కరించుకొని 6న ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఉదయం 10గంటలకు సమా వేశాన్ని నిర్వహించనున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు మద్ది యాదిరెడ్డి, బాలయ్య ఒక ప్రకటనలో తెలిపారు.వినాయక యువజన సంఘం సభ్యులు, ధార్మికసంస్థలు, ఉత్సవ సమితి కార్యకర్తలు, విశ్వహిందూ పరిషX , భజరంగ్‌దళ్ కార్యకర్తలు విధిగా హాజరుకావాలన్నారు.

ఎంబీఎస్‌లో స్వచ్ఛ పక్షోత్సవాలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛత పక్షోత్సవాలను బుధవారం జిల్లాకేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. జి. యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. 15 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఎనX ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఎల్‌టీపీని తొలగించాలి'

రాజేంద్రనగర్: కామనX అఫిడవిట్ నుంచి ఎల్‌టీపీ తొలగించాలని మున్సిపల్ లైసెనX్సడ్ టెక్నికల్ సర్వేయర్స్ ఇంజినీర్స్ అసోసియేషనX అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రావణ్ కుమార్, శ్రీనివాసులు డైరెక్టర్‌ను కోరారు. సర్వేయర్స్ బృందం బుధవారం హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ కంట్రీ ప్లానింగ్ అధికారి విద్యాధర్‌ను కలిసి సమస్యలను వివరించారు. ఆగస్టు 11న జీహెచX యంసీ, 18న పట్టణ సర్వేయర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని సమాధానమిచ్చినట్లు తెలిపారు.

నిర్మాణంలో.. ఆధునిక రైతుబజార్

- రూ.5.50కోట్ల మంజూరు
- శరవేగంగా పనులు
- ఆరునెలల్లో అందుబాటులోకి
- ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



నిర్మాణంలో ఉన్న ఆధునిక రైతుబజార్

పాలమూరు: అత్యాధునిక రైతుబజార్ పట్టణంలో నిర్మాణమవుతోంది. జిల్లా కేంద్రంలోని తూర్పుకమాన్ దగ్గర సువిశాలస్థలంలో ఆధునిక పద్ధతుల్లో రూ.5.50కోట్లతో నిర్మించే మూడంతుస్థుల రైతుబజార్ భవనానికి జూలై మొదటివారం మంత్రి హరీష్ రావు భూమి పూజ చేశారు. నాటి నుంచి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నెల రోజుల్లో బేస్‌మెంట్ పిల్లర్ల వరకు చకచకా పనులు సాగుతున్నాయి. రైతు బజార్ పూర్తి అయితే పాతపాలమూరు, బాలాజీ నగర్, భగీరథకా లనీ, శివశక్తినగర్, పీయాఏరియా, బండమీ దిపల్లి, రామందిర్ చౌరస్తా, వేపూరిగేరి, కొ మ్మగేరి, పీర్లబావి, షాషాబ్‌గుట్ట, మర్లు, భగీరథకాలనీ వాసులు మినిట్యాంక్‌బండ్ మీదుగా వాకింగ్ చేసుకుంటూ వచ్చి కూరగాయలు తీసుకుని వెళ్లవచ్చు. రాయిచూర్-హైదరాబాద్ రహదారిపైన ఉన్న కాలనీల ప్రజలు మెయిన్X రోడ్డుపైన రైతుబజార్ ఉండటంతో సౌకర్యంగా ఉంటుంది. రైతుబజార్ పనులు శరవేగంగా నడుస్తుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయా లని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ కాంట్రాక్టర్‌ను ఆదేశించడం మధ్య, మధ్యలో నిర్మాణం పనులను పరిశీలిస్తున్నారు. ఇక్కడే కోల్డ్‌స్టోరేజ్, ఎక్స్‌పోర్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే చెప్పి, పర్యవేక్షిస్తూ పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపటం పట్టణ వాసుల అదృష్టమని మార్కెట్ యార్డు చైర్మనX సి.రాజేశ్వర్ తెలిపారు.సెల్లార్‌లో పార్కింగ్, గ్రౌండ్‌ఫ్లోర్‌లో కూరగాయలు, మొదటి అంతస్తులో నాన్ వెజ్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా మార్కె టింగ్ అధికారి భాస్కరయ్య 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు. రైతుబజార్ నిర్మాణంతో ఇక్కడ ఉండే పేదలకు మరోచోట స్థలం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ నిర్మాణం పూర్తైన అనంతరం పాతరైతుబజార్‌ను బాగు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. దానివల్ల పట్టణ ప్రజలకు రెండు రైతుబజార్‌లు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. రైతుబజార్‌లో పూర్తిగా దళారి వ్యవస్థకు చెక్ పెట్టేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.



టమాట	50	క్యాప్సికమ్	50
వంకాయ	30	దొండకాయ	24
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	60	బీర్నీస్	46
బెండ	30	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	30	ఆలుగడ్డ	16
క్యాబేజి	20	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	14

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	04

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

- ఎంపీని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు


ఎంపీ జితేందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని ఇస్తున్న నాయకులు

పాలమూరు: పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని-వర్గీకరణ అంశంపై నోట్‌ఫైల్ పెట్టాలని టీఎమ్మార్పీఎస్, మాదిగ జేఏసీ మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా కమిటి ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. బుధవారం మహబూబ్‌నగర్ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసింది. అనంతరం మాదిగ జాతీయ మహిళా అధ్యక్షురాలు పెబ్బె జీవ, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సింగిరెడ్డి పరమేశ్వర్, వర్కింగ్ ప్రసిడెంట్ గడ్డ యాదయ్య, రాయికంటి రాందాసు, ఆర్.లాజర్, మీసాల రాము, సి. బాలరాజు, పాతూరు రమేశX లు మాట్లాడారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేయాలని కోరారు.

'గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తు చేసుకోవచ్చు'

మహబూబ్‌నగర్‌విద్యావిభాగం: జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ, పీజీ కళాశాలలో బీయస్‌సీ మైక్రోబయాలజీ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హతగల అభ్యర్థుల నుంచి గెస్ట్ ఫ్యాకల్టీ ద్వారా భర్తీ చేసేందుకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. యాదగిరి ఒకప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఎంఎస్సీ మైక్రోబయాలజీలో 55శాతం ఉండి నీట్, సెట్ అర్హతగలవారికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు.

పాతతోట వాసులకు ఇళ్లు మంజూరు చేయాలి

- తహసీల్ ముందు బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా
- అధికారులకు వినతి


అధికారులకు వినతిపత్రాన్ని ఇస్తున్న బీజేపీ నాయకులు

మహబూబ్‌నగర్ టౌన్: పాత తోట వాసులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాల యం ముందు ధర్నా నిర్వహించారు. అంతకంటే ముందు స్థానిక గడియారం చౌరస్తా నుంచి బీజేపీ నాయకులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, పట్టణ అధ్యక్షుడు పాండురంగారెడ్డి మాట్లాడారు.రెండున్నర సంవత్సరాల క్రితం పాతతోట వాసులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేస్తామని సీఎం హామీచ్చి, వారి ఇళ్లను కూల్చివేడయంతో రోడ్డు పడ్డారన్నారు. ప్రభుత్వం వెంటనే ఇళ్లను మంజూరు చేయాలనిడిమాండ్ చేశారు. నాయకులు పోతుల రాజేందర్ రెడ్డి, దేవరాజు, నాగరాజు, తిరుపతి రెడ్డి, గుండ సంతోష్, సంపతX , చెన్నయ్య, రవీందర్‌రెడ్డి, నయామ్, చెన్న యోగి, రాజు, బాలస్వామి, దర్మేష్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ వార్డుగా తీర్చుకుందాం

- 14 వార్డు కౌన్సిలర్ రతంగ్ పాండురంగారెడ్డి
- తడి, పొడి చెత్త బుట్టల పంపిణీ


కాలనీలో చెత్త బుట్టలను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్

భగీరథ కాలనీ: ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటించి స్వచ్ఛ వార్డుగా తీర్చిదిద్దుదామని 14వ వార్డుకౌన్సిలర్ రతంగ్ పాండురంగా రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం భగీరథ కాలనీలో మున్సిపల్ సిబ్బంది, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కౌన్సిలర్ పాండురంగారెడ్డి కలిసి తడిపొడిచెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రతివ్యక్తి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మహనీయుల ఆలోచనలకు అనుగుణంగా మనం స్వచ్ఛతను పాటించి తడి, పొడిచెత్త వేరుచేసి మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రాజారెడ్డి, ప్రభాకరచారి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్X అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆపరేషన్ డీఈ మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్ఈ మహబూబ్‌నగర్	- 9440813414

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhrajyothy

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

ఘనంగా లక్ష బిల్వార్చన

మక్తల్: స్థానిక ఆజాద్‌నగర్ ఉమా మహే శ్వర దేవాలయంలో బుధవారం లక్ష బిల్వా ర్చన కార్యక్రమం ఘనంగా జరిగింది. తెల్ల వారుజామున పూజారి సిద్రామయ్యస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం 150 మంది మ హిళలచే లక్ష బిల్వార్చనను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అక్కల సత్యనారాయణ, బి.శ్రీనివాసులు, ఆంజనే యులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విమర్శలు మాని అభివృద్ధికి సహకరించండి

● టీఆర్ఎస్ నేతలు

రాజేంద్రనగర్: పాలమూరులో గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి జరుగుతుంటే ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని టీ ఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. బుధవారం ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పట్టణ టీఆర్ఎస్ నేతలు ప్రభాకర్, ప్రవీణ్, రాములు మాట్లాడారు. గతంలో ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధి ఈ నాలుగేళ్లలో జరుగుతుందన్నారు. ఫ్లోర్‌లీడర్ కట్టా రవి కిషన్ రెడ్డి ఒక పార్టీ ఫ్లోర్‌లీడర్‌గా ఉండి మరో పార్టీ ఫ్లోర్‌లీడర్ ముందు మోకరిల్లుతున్నారని, ఆయన చేసిన అవినీతి అక్రమాలను బయట పెడతామని, నోరు జాగ్రత్త అంటూ హెచ్చరిచారు.

ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజీబీవీ యస్‌ఓల బదిలీ

● ఒక సీఆర్‌టీని విధుల నుంచి తొలగింపు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక అధికారులు (ఎస్ఓ)గా విధులు నిర్వహిస్తూ పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న మహబూబ్‌నగర్ కేజీబీవీ యస్ఓ, నవాబ్‌పేట కేజీబీవీ యస్ఓను బదిలీ చేస్తు మంగళవారం ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ప్రజాప్రతినిధులతో ఒత్తిడి తేవడంతో ఆగ్రహానికి గురైన ఉన్నత అధికారి సదరు ఎస్ఓలపై తీవ్ర ఆగ్రహానికి గురైనట్లు తెలిసింది. మంగళవారం రాత్రి ఇచ్చిన మహబూబ్‌నగర్ కేజీబీవీ ఎస్ఓను ధన్వాడ కేజీబీవీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వగా నవాబ్‌పేట కేజీబీవీ ఎస్ఓకు నర్వ కేజీబీవీకి బదిలీ చేశారు. అయితే ఉత్తర్వులను రద్దు చేసి జిల్లాలోని మారుమూల మండలాలైన మాగనూర్ మండలంలోని కేజీబీవీకి మహబూబ్‌నగర్ ఎస్ఓను బదిలీ చేయగా, కృష్ణమండలంలోని కేజీబీవీకి నవాబ్‌పేట ఎస్ఓను బదిలీ చేసూకత జిల్లా ఉన్నతాధికారి ఆదేశాల మేరకు డీఈఓ. సోమిరెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు. అదేవిధంగా నవాబ్‌పేట కేజీబీవీలో గణితం బోధిస్తున్న సీఆర్‌టీని విధుల నుంచి తొలగించినట్లు డీఈఓ తెలిపారు.

నేడు లేబర్‌రూం, ఎస్ఎన్‌సీయూలలో అత్యాధునిక వైద్యంపై శిక్షణ

● పాల్గొననున్న జనరల్ ఆస్పత్రి, సుశ్రుత వైద్యశాల సిబ్బంది

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం):లేబర్ రూం, ఎస్ఎన్‌సీయూ లలో అత్యాధునిక వైద్య సేవలపై యూనిసెఫ్ ఆధ్వర్యంలో యాక్సెస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నేడు(గురువారం) జనరల్ ఆసుపత్రిలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ఈ శిక్షణలో జనరల్ ఆసుపత్రిలోని ఎస్ఎన్‌సీయూ, ఎన్ఆర్‌సీ వైద్య సిబ్బంది, పట్టణంలోని సుశ్రుత ప్రజావైద్య శాల వైద్య సిబ్బంది పాల్గొననున్నారు. ఈ సందర్భంగా అప్పుడే కాన్పు అయిన తల్లులకు, తక్కువ బరువుతో పుట్టిన నవజాత శిశువులకు, తేదీ కంటే ముందు పుట్టిన పిల్లలకు, ఏదైనా రోగాలతో ఉండే పిల్లలకు అత్యాధునిక పరిజ్ఞానంతో వైద్యసేవలు ఏ విధంగా అందించాలనే అంశాలపై ఈ శిక్షణలో తెలియజేయనున్నారు. ఈ కార్యక్రమానికి యూనిసెఫ్, యాక్సెస్ స్వచ్ఛంద సంస్థ నుంచి ప్రతినిధులు రానున్నారు.

చర్మవ్యాధుల విభాగం వైద్యులెక్కడ..?

● నిలిచిపోయిన ఓపీ సేవలు

● ఆంధ్రజ్యోతి చొరవతో తిరిగి ప్రారంభం

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): మణికొండ గ్రామానికి చెందిన లక్ష్మయ్య శరీరమంతా దురదపెడుతూ దద్దుర్లు అవుతున్నాయని జనరల్ ఆసుపత్రిలోని చర్మవ్యాధుల విభాగానికి వచ్చాడు... కాని వైద్యులు లేకపోవడంతో తిరిగి వెళ్లిపోయి మరుసటి రోజు వచ్చాడు. అయినా అదే పరిస్థితి. సర్కంపేట గ్రామానికి చెందిన అనిత అనే పేషెంటు కూడా అరికాళ్ల వేళ్ల మధ్యలో పుండులాగా అవుతున్నాయని వచ్చి తిరిగి వెళ్లిపోయి మరుసటి రోజు వచ్చింది. ఆమెకు కూడా అదే పరిస్థితి ఎదుర్కొంది. ఇది ఎక్కడో మారుమూల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అనుకుంటే పొరపాటే. సాక్షాత్తు జనరల్ ఆసుపత్రిలో గత రెండు రోజులుగా రోగులు ఎదుర్కొంటున్న సమస్య ఇది. గత రెండు రోజులుగా ఆసుపత్రిలోని చర్మవ్యాధుల విభాగంలో వైద్య సేవలు నిలిచిపోయాయి. ఇందులో ఉండే ఒక హెచ్ఓడీ డాక్టర్ కౌన్సెలింగ్ పేరుతో వెళ్లిపోగా, ఆయనే మరో ఇద్దరు సీనియర్ రెసిడెంట్ వైద్యులకు సెలవు మంజూరు చేశారు. దీంతో ఆ విభాగం ఖాళీ అయిపోయింది. దీంతో వైద్యసేవలు కూడా నిలిచిపోయాయి. మొదటి రోజు మంగళవారం 38 మంది, రెండో రోజు బుధవారం 47 మంది రోగులు వైద్యసేవలకు వచ్చారు. ఈ విషయంపై అక్కడికి వెళ్లిన బాధితులు రెండు రోజులుగా తిరుగుతున్నా డాక్టర్ రావడం లేదని 'ఆంధ్రజ్యోతి'కి మొరపెట్టుకున్నారు. వెంటనే ఈ విషయాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాంకిషన్ దృష్టికి తీసుకెళ్లింది. వాళ్లు సెలవుపై వెళ్లినట్లు తనకు కూడా సమాచారం లేదని చెప్పారు. వెంటనే స్పందించిన ఆయన మెడికల్ కళాశాలలో ట్యూటర్‌గా పనిచేసే ఓ చర్మవ్యాధుల డాక్టర్‌ను రెక్వెస్ట్ చేసి ఓపీని ప్రారంభిపజేశారు. రెండు రోజులుగా ఓపీ సేవలు నిలిచిపోవడంతో జనాలు అధిక సంఖ్యలో వచ్చారు.

మూలనపడ్డ యంత్రాలు

● సబ్సిడీ రాక విలవిలాడుతున్న లబ్ధిదారులు
● అప్పులు తెచ్చి కట్టిన వైనం
● స్వయం ఉపాధి కోల్పోయిన మహిళలు

భగీరథకాలనీ: మహిళలంతా కలిసి చాముండేశ్వరి మహిళా సమాఖ్యాగా ఏర్పడి పొదుపు లావాదేవీలు ప్రారంభించారు..అప్పు తీసుకుని సకాలంలో తీసుకున్న రుణాలు చెల్లించడం, వారి లావాదేవీలు చూసిన అధికారులు స్వయం ఉపాధి కింద వీరన్నపేటలో సంఘానికి యూనిట్ మంజూరు చేశారు. డీఆర్‌డీఏ, మెప్మా ఆధ్వర్యంలో సబ్సిడీ రుణంపై స్నాప్‌పిన్స్ తయారు చేసే యంత్రాలను మంజూరు చేశారు. డీఆర్‌డీఏ 3, మెప్మా 2 యంత్రాలను మంజూరు చేసింది. స్వయం సంమృద్ధి సాధించవచ్చన్న సంఘం సభ్యులు రూ.50 వేలు డిపాజిట్ చేశారు. రూ. 3 లక్షలు విలువచేసే యంత్రాలు, సామాగ్రి కొనుగోలు చేశారు. రెండునెలల పాటు స్నాప్‌పిన్స్ తయారుచేసి హోల్ సేల్ మార్కెట్‌లో విక్రయించి వచ్చిన డబ్బుతో మళ్ళీ ముడిసరుకు కొనుగోలు చేసి వ్యాపారం నడుపుతూ వ చ్చారు. అంతా సవ్యంగా సాగుతున్న తరుణంలో సబ్సిడీ రుణం రాకపోవడంతో ఎస్ఎల్ఎఫ్ నుంచి మిషనరికి తీసుకు వచ్చిన రూ.1.5 లక్షలు, సామాగ్రికోసం రుణం తెచ్చిన రూ.4వేలు సంఘం సభ్యులే చెల్లించాల్సి వచ్చింది. సబ్సిడీ కోసం అటు డీఆర్‌డీఏ, ఇటు మెప్మా కార్యాలయాల చుట్టూ తిరిగినా సబ్సిడీ రుణం రాకపోడంతో చివరకు ముడి సరుకు తెచ్చుకునేందుకు డబ్బులు లేక యంత్రాల నిర్వహణ భారమై స్నాప్ పిన్స్ తయారిని నిలిపివేశారు. సబ్సిడీ వస్తుందనే ఆశలతో స్వయంఉపాధిని ప్రారంభించిన తాము చివరకు అది రాకపోడంతో ఇటు మిషనరీని నడప లేక అటు అప్పులు కట్టడంతో రెండు దిక్కులా నష్టపోయామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లక్షలు పెట్టి తెచ్చిన యంత్రాలు మూన్నాళ్ళకే మరుగున పడంతటో మహిళలు ఆర్థికంగా నష్టపోతున్నారు.చివరకు మిషనరిని అమ్ముకుందామనుకున్నా ఎవరూకొనేందుకు ముందుకు రావడం లేదని, ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించుదామన్నా ఎవరూ కొనుగోలు చే యకపోవడంతో మిషనరి తుప్పుపట్టే ప్రమాదం ఏర్పడిందని మహిళలు వాపోతున్నారు.



వృధాగా పడిఉన్న స్నాప్ పిన్స్ యంత్రం

● సబ్సిడీ రాక నష్టపోయాం



డీఆర్‌డీఏ, మెప్మా సహకారంతో స్నాప్‌పిన్స్ తయారి యంత్రాలు కొనుగోలు చేశాం. చివరకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సిడీ రాకపోవడంతో అప్పుచేసి రుణం చెల్లించాల్సి న పరిస్థితి ఏర్పడింది. దీంతో స్వయం ఉపాధి కోసం ఎంతో ఆశతో సంఘం సభ్యులు ప్రారంభించిన మిషనరీ మూలన పడింది.

– హైమలత, సంఘం అధ్యక్షురాలు

● మాగోడు పట్టించుకోండి



దాచుకున్న డబ్బులతో పాటు అప్పు చేసి స్నాప్‌పిన్స్ యంత్రాలను కొనుగోలు చేశాం. సబ్సిడీ ఇస్తామని ఇవ్వకుంటే ఎలా స్వయం ఉపాధి సాధ్యమవుతుంది. తెచ్చిన యంత్రం మూలకు పడటంతో ఏం చేసుకోలేకపోతున్నాం.

– నాగమ్మ, సభ్యురాలు

● మిషనరీలు వృధాగా పడి ఉన్నాయి



లోన్ ద్వారా తీసుకువచ్చిన యంత్రాలు వృధాగా పడి ఉన్నాయి. ఎంతో ఆశతో జీవితంలో రాణించొచ్చని పెట్టుకుంటే సబ్సిడీ రాకపోవడంతో సభ్యులమంతా ఆర్థికంగా నష్టపోయాం. ఏళ్ల తరబడి పొదుపు ద్వారా దాచుకున్న డబ్బుతో పాటు అప్పులపాలు కావాల్సి వచ్చింది.

– పుష్పమ్మ, సంఘం సభ్యురాలు

● ఆరునెలలు ఆఫీసు చుట్టూ తిరిగాం:



ఆరునెలలుగా సబ్సిడీ రుణం కోసం కార్యాలయం చుట్టూ తి రగినా రాలేదు. ఏంచేయాలో తోచక ముడి సరుకులు తీసుకునే డబ్బులు లేక చివరకు యంత్రాలను నిరుపయోగంగా ఉన్నాయి. అధికారులు స్పందించి సబ్సిడీ మంజూరు చేస్తే ఎంతో కొంత ఆర్థికంగా నిలబడుతాం.

– నిరంజనమ్మ, సభ్యురాలు

మార్నింగ్‌వాక్‌తో సంపూర్ణ ఆరోగ్యం

● ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

● బాలుర కళాశాలలో ట్రాక్, లైటింగ్ ప్రారంభం

మహబూబ్‌నగర్ క్రీడలు: మార్నింగ్ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని ఎమ్మెల్యే వి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బాలుర కళాశాల మైదానం అందరికి అనువైనదని, ఇక్కడ ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళ పెద్దఎత్తున పట్టణవాసులు వాకింగ్ చేస్తుంటారన్నారు. రూ 10 లక్షలతో బాలుర మైదానంలో ఏర్పాటుచేసి వాకింగ్ ట్రాక్, విద్యుత్ లైటింగ్‌లను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్నింగ్ వాకర్స్ తనను కలిసి ఇక్కడి సమస్యలు చెప్పిన వంటనే నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధ, కౌన్సిలర్ కృష్ణమోహన్, న్యావాది మనోహర్ రెడ్డి, బెక్కెం జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలోని రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు

జడ్చర్ల	: 9849038660	నవాబ్‌పేట	: 9502441223
మిడ్జిల్	: 9441365269	బాలానగర్	: 9948900509

ఆంధ్రజ్యోతి దినపత్రిక కోసం : 9494828556

సినిమా గైడ్

వెంకటరమణ:	దండుపాళ్యం
దేవి :	గౌతమ్‌నంద
రాఘవేంద్ర :	వాసుకి
శ్రీనివాస :	ఫిదా

మొక్కలు నాటి, సంరక్షించాలి

- హరితహారం ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలి
- యాత్రాస్థలంగా బాదేపల్లి రంగనాయకస్వామి గుట్ట
- వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల: హరితహారం ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి సూచించారు. మండలంలోని నాగసాల సమీపంలోని మల్లమ్మ దేవాలయ ఆవరణతో పాటు, బాదేపల్లి పట్టణంలోని విద్యానగర్‌కాలనీలో బుధవారం మొక్కలు నాటి, నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, సంరక్షిస్తే జిల్లాలో అడవుల శాతం పెరిగి వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని అన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పనుల పరిశీలన : బాదేపల్లి నిమ్మబావిగడ్డ సమీపంలోని ఎర్రగుట్ట వద్ద నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను మంత్రి పరిశీలించారు. నియోజకవర్గానికి 1400 ఇళ్లు మంజూరీ కాగా, ప్రస్తుతం 320 ఇళ్లు నిర్మాణం జరుగుతున్నాయని తెలిపారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ కల, త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా సాకారం కానున్నదని వెల్లడించారు.

ఫకీర్‌నగర్‌లో స్థల పరిశీలన : బాదేపల్లి నుంచి ఆలూరు వెళ్లే దారిలోని ఫకీర్‌నగర్‌లో డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిర్మించేందుకు స్థలాన్ని మంత్రి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించనున్నట్లు పేర్కొన్నారు.

రంగనాయకస్వామి గుట్టను యాత్ర స్థలంగా మారుస్తాం.. : బాదేపల్లి పాతబజారులోని శ్రీరంగనాయకస్వామి గుట్టను యాత్రాస్థలంగా మారుస్తామని మంత్రి తెలిపారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన గుట్టపై కప్పగుండు వద్ద శంఖు, చక్ర, నామాలను ఏర్పాటుచేసే స్థలాన్ని పరిశీలించారు. గుట్టపై అతిపెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

తడి, పొడి చెత్తను వేసే బుట్టలతో పాటు మొక్కల పంపిణీ : బాదేపల్లి నగర పంచాయతీ పరిధిలోని విద్యానగర్ కాలనీవాసులకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేసేందుకు ప్రతి ఇంటికి రెండు చెత్తబుట్టలతో పాటు, ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని సూచిస్తూ మంత్రి వారికి మొక్కలను అందించారు. కాలనీలోని పార్కులో మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ, జడ్చర్ల, బాలానగర్ జడ్పీటీసీలు జయప్రద, ప్రభాకర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఇమ్ము, టీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మురళీ, కోడ్గల్‌యాదయ్య, చాంద్‌ఖాన్, శంకర్‌నాయక్, దానీష్, శంకర్, ఆయూబ్, సమీ, రఘుగౌడ్, సునీత్, రంగనాయకస్వామి సేవాట్రస్ట్ చైర్మన్ రవితేజ, అధ్యక్షుడు విష్ణు, నర్సింహ, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, కమిషనర్ సునీత, వాటర్‌గ్రిడ్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



జడ్చర్లలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పనులను పరిశీలిస్తున్న మంత్రి



బాదేపల్లిలోని విద్యానగర్ కాలనీలో మొక్కలు నాటి, నీళ్లు పోస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

● ఇంటర్వ్యూ

ప్రజల సహకారంతో మౌలిక సదుపాయాలు

● బోడజానంపేట గ్రామ సర్పంచ్ రాజేందర్‌సింగ్



బాలానగర్ : పుర ప్రముఖులు, గ్రామ ప్రజల సహకారంతోనే గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నాని బోడజానంపేట గ్రామ సర్పంచ్ రాజేందర్‌సింగ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన ఈ నాలుగేళ్లలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.?

ఇప్పటివరకు గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి వసతుల కల్పనకు కృషి చేశా. సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.12 లక్షలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.15 లక్షలు వెచ్చించి పనులను పూర్తి చేశాను.

గ్రామంలో నీటి సమస్య నివారణకు ఏం చేస్తున్నారు.?

సమస్య పరిష్కారం కోసం పంచాయతీ నిధులు ఉపయోగించి 10 వరకు బోర్లు వేయడం జరిగింది. ఆశించిన మేరకు నీరు లభ్యం కాకపోయినా ఉన్న నీటితోనే ప్రజల అవసరాలు తీర్చడానికి శక్తిమేరకు ప్రయత్నిస్తున్నా. ఇప్పటివరకు జీపీ నిధులు వినియోగించి సుమారు రూ.8 లక్షలతో రెండు ప్యూరిఫైడ్ వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగింది.

సర్పంచ్‌గా మీ పాలనలో చేపట్టిన ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించండి.?

ప్రధానంగా సుమారు రూ.10 లక్షల విలువతో నా సొంత భూమిని రోడ్డు నిర్మాణానికి ఇచ్చి ఎలాంటి రహదారి సౌకర్యం లేని పంజిరాలకుంట రోడ్డు సౌకర్యం కల్పించడం జరిగింది. అలాగే, అనుబంధ గ్రామమైన అప్పాజిపల్లి గ్రామంలో ప్రజలు, దాతల సహకారంతో సుమారు రూ.16 లక్షలు ఖర్చు చేసి ఆంజనేయస్వామి దేవాలయాన్ని నిర్మించడం నా పాలనలోనే అతి ముఖ్యమైన అంశం. అలాగే, జడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు పట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ భాగ్యమ్మ, మంత్రి లక్ష్మారెడ్డి నాకున్న సన్నిహిత సంబంధంతో పెద్దరేవల్లి బీటీ రోడ్డు నుంచి బోడజానంపేట గ్రామం మీదుగా అగ్రహారం, పొట్లపల్లి గ్రామం వరకు సుమారు కోటి రూపాయలతో బీటీ రోడ్డును మంజూరు చేయించడం నేను సాధించిన అత్యంత ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమం. అభివృద్ధి కార్యక్రమాల్లో పుర ప్రముఖులు, వార్డు సభ్యులు, ప్రజలు సంపూర్ణంగా సహకరించారు.



మిడ్జిల్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల ప్రాముఖ్యత గురించి బాలింతలకు వివరిస్తున్న వైద్యుడు శివకాంత్

'పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాపాలి'

మిడ్జిల్: పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు తప్పనిసరిగా తాపాలని, తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమని మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుడు శివకాంత్ తెలిపారు. బుధవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆయన తల్లిపాల ప్రాముఖ్యతను బాలింతలు, గర్భిణులకు వివరించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు నర్మద, ఎలిజాబెత్, పద్మశ్రీ, ఏఎన్ఎం గీత తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్‌లో : మండలంలోని తిర్మలాపురం గ్రామంలో బుధవారం తల్లిపాల వారోత్సవాన్ని జడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణగౌడ్, మైపాల్‌రెడ్డి, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జడ్చర్లలో : ముర్రుపాలతో పుట్టిన పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని అంగన్‌వాడీ టీచర్‌లు సూచించారు. బుధవారం కావేరమ్మపేటలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బాలింతలతో నిర్వహించిన సమావేశంలో తల్లిపాల విశిష్టతను వారు వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఇందిర, శోభారాణి, శోభారాణి, నసీమాబేగం, లిఖిత్, లక్ష్మీ, యాదమ్మ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

'నిర్వాసితులకు అండగా రణభేరి'

రాజాపూర్: పాలమూరు ఎత్తిపోతల పథకం అమల్లో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు అండగా రణభేరి నిర్వహిస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లురవి వెల్లడించారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు మల్లురవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు ఎత్తిపోతల అమలులో భాగంగా ఉదండాపూర్‌లో నిర్మించనున్న రిజర్వాయర్‌లో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపు విషయంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక పాలన సాగిస్తోందని, గ్రామాల్లో ప్రభుత్వ వ్యతిరేకత కనబడుతోందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ మాలిక్‌షాకీర్, తిరుపతి, శంకర్, బోడరాములు, వెంకటయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

'మొక్కలను పెంచాలి'

మిడ్జిల్: గ్రామాల్లోని ప్రతి ఒక్కరు మొక్కలను పెంచాలని, మొక్కల పెంపకంతోనే ముందుతరాలకు మనుగడ సాధ్యమని ఎంపీడీవో కుమారస్వామి, ఏఓ కృష్ణకిషోర్‌లు తెలిపారు. బుధవారం మండలంలోని కొత్తూర్ గ్రామంలో హరితహారం కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించారు. కాగా, మొక్కలు నాటేందుకు గుంతలు తీసిన తమకు నేటికీ కూలీ డబ్బులు ఇవ్వలేదని పలువురు ఉపాధి కూలీలు అధికారులను ప్రశ్నించారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణయ్య, ఏపీవో ఆలివేలమ్మ, ఏపీఎం నిర్మాలమేరి, పంచాయతీ కార్యదర్శి పరుషరాములు, వీఆర్వో మల్లేష్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్‌తో పాటు, గ్రామస్థులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్వీ విద్యార్థుల ధర్నా

నవాబ్‌పేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అడిగేందుకువెళ్లిన టీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘం నాయకుల పట్ల దురుసుగా ప్రవర్తించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని బుధవారం నవాబ్‌పేట-మహబూబ్‌నగర్ రహదారిపై విద్యార్థి సంఘం నాయకుడు ఫాజిల్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. సమాచారం ఇవ్వని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

బార్ అండ్ రెస్టారెంట్‌ను తొలగించాలని ధర్నా

జడ్చర్ల: పట్టణంలోని వెంకటేశ్వరకాలనీ హాస్టల్ సమీపంలో ఏర్పాటుచేసిన బార్ అండ్ రెస్టారెంట్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు బుధవారం ఉదయం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ నాయకులు నాగరాజు, విజయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు కురుమూర్తి, రమేష్, జీవీఎస్ నాయకులు రమేష్‌నాయక్‌తో పాటు, విద్యార్థులు పాల్గొన్నారు.

పత్తి పంటల పరిశీలన

మిడ్జిల్: మండలంలోని బోయిన్‌పల్లి, కొత్తూర్, మిడ్జిల్ గ్రామాల శివార్లలో ఉన్న పత్తి పంటలను మండల వ్యవసాయాధికారి కృష్ణకిషోర్ బుధవారం పరిశీలించారు. గత 15 రోజులుగా వర్షాభావ పరిస్థితులు నెలకొని పత్తి పంటలు వాడుముఖం పడుతున్న దృష్ట్యా వాటి నివారణకు తీసుకోవల్సిన చర్యలను ఆయన రైతులకు వివరించారు. పరిశీలనలో ఏఈవో సాయికృష్ణ ఉన్నారు.

'తప్పులను సరిచేసుకునేందుకు గ్రామసభలు'

మిడ్జిల్ : రెవెన్యూ రికార్డులలో ఉన్న తప్పులను సరిచేసుకునేందుకు గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలను నిర్వహిస్తున్నామని తహసీల్దార్ పాండునాయక్ తెలిపారు. మండలంలోని కంచనపల్లి గ్రామంలో బుధవారం తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రఫీ, వీఆర్వోలు బాలయ్య, మల్లేష్, విష్ణుకుమార్, డీలర్ మల్లేష్ తదితరులున్నారు.

బీరప్ప దేవాలయ నిర్మాణ పనులకు భూమిపూజ

మిడ్జిల్: మండలంలోని బోయిన్‌పల్లి గ్రామంలోని బీరప్ప ఆలయ నిర్మాణానికి బుధవారం టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీర్ల ఎల్లయ్యయాదవ్ భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మల్లయ్య, లక్ష్మయ్య, జంగయ్య, బీర్ల సత్యనారాయణ, శ్రీరాములుతో పాటు, పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

వర్షం కురవాలని గ్రామ దేవతకు వరద పాశం

నవాబ్‌పేట: మండలంలోని యన్మనగండ్ల గ్రామంలో పంటలు ఎండిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామస్థులు సర్పంచ్ జరీనా రవూఫ్ షరీఫ్, ఎంపీటీసీ శేఖరయ్య ఆధ్వర్యంలో బుధవారం చౌడమ్మకు వరదపాశం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

'ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

మిడ్జిల్: గ్రామాల్లో ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకారం అందించి నేరాల నియంత్రణకు కృషి చేయాలని ఎస్సై ఆవుల సైదులు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. చోరీల నియంత్రణలో భాగంగా ఎప్పటికప్పుడు గస్తీలు, పెట్రోలింగ్‌లు చేపడుతున్నామని తెలిపారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

మిడ్జిల్: మండలంలోని వస్పుల గ్రామంలోని బాలుర వసతిగృహ విద్యార్థులకు బుధవారం స్థానిక పీహెచ్ సీ వైద్యుడు డాక్టర్ శివకాంత్ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమున్న వారికి మందులను అందించారు. అదేవిధంగా, గ్రామంతో పాటు, మసిగుండ్లపల్లి పాఠశాలల విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేష్, సిబ్బంది దేవయ్య, తబితారాణి, పారిజాత, వసతిగృహ వార్డెన్ బాబురావు తదితరులున్నారు.

హరితహారం లక్ష్యాన్ని నెరవేర్చాలి

దేవరకద్ర: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం లక్ష్యాన్ని నెరవేర్చాలని ఏపీఓ భారతి ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. బుధవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఫీల్డ్‌అసిస్టెంట్లు 40వేల మొక్కలే నాటాలనే లక్ష్యంతో పనిచేయాలన్నారు.

కురుమూర్తి ఆలయ అభివృద్ధికి కృషి



కమాన్‌కు పూజ చేస్తున్న ఆలయ చైర్మెన్

దేవరకద్ర: నియోకవర్గంలోని కురుమూర్తి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆలయ చైర్మెన్ సుదర్శన్ అన్నారు. బుధవారం దేవరకద్ర మీదుగా కురుమూర్తికి వెళ్లే కమాన్ కు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు మంజూరయ్యేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ జట్టి నర్సింహారెడ్డి, ఎంపీపీ ఈవీ గోపాల్, శ్రీకాంత్ యాదవ్, రాజు, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

రేపు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

భూత్పూర్: రేపు మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో వీహెచ్ పీ మాతృమండలి ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు విశ్వహిందు పరిషత్ మాతృమండలి మహిళా సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవం



ఎన్నికలో పాల్గొన్న నాయకులు

అడ్డాకుల: మండలంలోని పొల్కంపల్లి గ్రామ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బి. గ్రహణాకర్, ప్రధాన కార్యదర్శిగా బి. కాశన్న, కార్యవర్గ సభ్యులుగా వెంకట్‌నర్సింహులు, నర్సింహులు, రాఘవేందర్, శ్రీహరి, రాఘవేందర్, శ్రీహరి, ఎర్ర నర్సింహులు, తదితరులను ఎంపిక చేశారు. ఎస్‌సీ వర్గీకరణ జరిగే వరకు పోరాడాలని, వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ పోరాటంలో ముందుండి పోరాడాలని తీర్మాణించారు.

నేడు ఉపాధ్యాయుడు శివకుమార్ సన్మాన సభ

అడ్డాకుల: మండల కేంద్రానికి చెందని విశ్రాంత ఉపాధ్యాయుడు ఆర్. శివకుమార్ సన్మాణ సభ గురువారం జరగనుంది. శివకుమార్ దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పని చేశారు. తాను చదువు చెప్పే పాఠశాలలోనే తన ముగ్గురు పిల్లలను చదివించి ఉపాధ్యాయ లోకానికి స్ఫూర్తిగా నిలిచిన శివకుమార్ శాఖాపూర్ పాఠశాలలో సుదీర్ఘ కాలం పని చేశారు. స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది అడ్డాకుల ఉన్నత పాఠశాలలో పని చేస్తు జూలై 31న పదవీ విరమణ పొందారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, శివకుమార్ శిష్యబృందం ఆయనను ఘనంగా సన్మానించడానికి ఏర్పాట్లు చేశారు. పాఠశాల ప్రాంగణంలో జరిగే కార్యక్రమంలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని ప్రధానోపాధ్యాయురాలు వీరమణి బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

అయ్యప్పస్వామికి ఆభరణాల బహుకరణ

నాగర్‌కర్నూల్ టౌన్: జిల్లా కేంద్రంలోని హౌంజింగ్‌బోర్డు కాలనీలోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామివారికి వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో బంగారు ఆభరణాలు బహూకరించారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్ అధ్యక్షుడు బాదం శివకుమార్, పూర్ణిమలు మాట్లాడుతూ ఆభరణాలు శ్రీ లేడీస్ కార్నర్ సహకారంతో అందించినట్లు తెలిపారు. వాసవీ క్లబ్, వనితా సభ్యులు కవిత, మాధవి, రమేష్, ప్రవీన్ తదితరులున్నారు.

నత్తనడకన రోడ్డు పనులు

- కొంత భాగం తవ్వడంతో ప్రమాదకరంగా మారిన రహదారి
- వేముల ఇండ్ల తొలగింపులో అయోమయం



ఒక వైపు మాత్రమే తవ్విన రోడ్డు

అడ్డాకుల: అది 44వ జాతీయ రహదారిని రాయిచూర్ రహదారిని కలిపే ముఖ్యమైన రోడ్డు.. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రెండులైన్లుగా విస్తరించడానికి నిధులు మంజూరు చేసింది. జాతీయ రహదారిని వేముల స్టేజి నుంచి రాయిచూర్ రహదారిపై గల చౌదర్‌పల్లి స్టేజి వరకు 17 కి.మి దూరం రోడ్డును విస్తరించడానికి రూ.22.36 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఏప్రిల్ 4న మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఇంత వరకు భాగానే ఉన్నా పనులు నత్తనడకన సాగుతుండటంపై ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

కల్వర్టుల వరకే పరిమితం

రెండు జాతీయ రహదారులను కలిపే లింకు రోడ్డు పనులు వేగంగా పూర్తి చేస్తారని ఆశించిన వారికి నిరాశే మిగిలింది. అయితే రోడ్డు వెంట ఉన్న కల్వర్టు నిర్మాణాన్ని పూర్తిచేసిన గుత్తేదారులు రోడ్డు విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయడం లేదు. వేముల స్టేజీ నుంచి 2 కి.మీ వరకు ఒకవైపు రోడ్డు తవ్వి వదిలేశారు. నెల రోజులకు పైగా అలానే వదిలేయడంతో ప్రమాధభరితంగా మారింది. ఇలానే పనులు కొనసాగితే రోడ్డు విస్తరణ పూర్తి కావడానికి సంవత్సరాల కాలం పట్టే అవకాశం ఉంది.

అయోమయంలో గ్రామస్థులు

మరోవైపు వేముల గ్రామంలో రోడ్డుకు ఆనుకుని నిర్మాణాలు ఉన్నాయి. విస్తరణలో వాటిని తొలగిస్తారా ? లేదా. అనే విషయంలో ఇప్పటి వరకు స్పష్టత లేదు. కొంత మంది గ్రామస్థులు రోడ్డును విస్తరిస్తారని తెలియగానే తమ నిర్మాణాలను పునాది దశలోనే నిలిపివేశారు. ఏదో ఒకటి స్పష్టం చేస్తే తాము ఇండ్ల నిర్మాణం చేపట్టుకుంటామని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

రోడ్డు విస్తరిస్తే

44వ జాతీయ రహదారి నుంచి రాయిచూర్ వరకు వేముల మీదుగా ఉన్న రోడ్డును విస్తరిస్తే భారీ వాహనాలకు ఇబ్బందులు తప్పుతాయి. హైదరాబాద్ నుంచి మహబూబ్‌నగర్ పట్టణం వేముల రోడ్డుపై రాయిచూర్ వెళ్లడం సులభమవుతుంది.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

- ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ సుధాకిరణ్



భూత్పూర్‌లో మాట్లాడుతున్న ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు

భూత్పూర్: రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని ఆమ్‌ఆద్మీపార్టీ రాష్ట్ర కన్వీనర్ సుధాకిరణ్ అన్నారు. బుధవారం భూత్పూర్‌కు వచ్చిన సందర్భంగా చౌరస్తాలో అంబేద్కర్, గాంధీ, జ్యోతిరావుపూలే, వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అలర్పించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. దేశానికి అన్నం పెట్టె అన్నదాతలను ప్రభుత్వాలు ఆదుకోకుండా నిర్లక్ష్యం చేస్తు వారి ప్రాణాలను బలి తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇందు కోసం ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ రైతు న్యాయ పోరాటం పేరుతో దేశం మొత్తం తిరుగుతుందని అందుకోసమే ప్రభుత్వాలను నిలదీసేందుకు మేము ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఆగస్టు 28వ తేది హైదరాబాద్‌లోని ఎగ్జిబీషన్ గ్రౌండ్‌లో అరవింద్ కేజ్రీవాల్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ ఎస్. సరికొండ, రుషికేశ్వరరావు, కో- కన్వీనర్ ఎండీ. కాలీద్, ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన మైనార్టీ నాయకులు

భూత్పూర్‌కు చెందిన మైనార్టీ నాయకులు ఎండీ ఖలీల్, ఎండీ. ముస్తాక్, సయ్యద్ గౌస్, తదితరులు సుధాకిరణ్ సమక్షంలో పార్టీలో చేరారు.

అడ్డాకులలో.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్లే రైతులు తీవ్ర నష్టాల పాలు అవుతున్నారని ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆఫ్) జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు రాజు అన్నారు. కేంద్రపార్టీ ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారిగా బస్సు యాత్ర చేపట్టి రైతుల స్థితి గతులు తెలుసుకొని నివేదికతయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆమ్ బస్సు యాత్ర బుధవారం అడ్డాకులకు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004లో వేసిన స్వామినాథన్ కమిషన్ సిఫారసులు నేటికి అమలు కావడం లేదన్నారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు పరుస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. డిల్లీ రాష్ట్రంలోని తమ ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి రెండు కోట్ల రూపాయలు కేటాయించి రైతులు ఇబ్బందులు తీర్చుతొందని రాజు గుర్తు చేశారు. ఆగస్టు 28న హైదరాబాద్‌లోని ఎగ్జిబీషన్ మైదానంలో 50వేల మందితో కిసాన్ న్యాయ సమ్మేళనం నిర్వహించి ప్రభుత్వాలకు గుణపాఠం చెప్తామని రాజు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రైతు విభాగం నాయకులు సుధాకిరణ్, అబ్దుల్, మహ్మద్ ఖలీద్, రుషికేశ్వర్‌రాజు, సుదర్శన్ , యాదయ్య పాల్గొన్నారు.



అడ్డాకుల చేరిన బస్సు యాత్ర

మినీ ఇంటర్వ్యూ

నాణ్యతలో రాజీ పడేది లేదు

- అభిషేక్, పంచాయతీరాజ్ ఏఈ



మూసాపేట: ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతోందని, అలాంటి నిర్మాణాల నాణ్యత విషయంలో రాజీ పడకుండా పటిష్ఠంగా చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పీఆర్ ఏఈ అభిషేక్ ఆంధ్రజ్యోతితో అన్నారు.

మండలంలో సర్వశిక్ష అభియాన్ ద్వారా పనులు జరుగుతున్నాయా..?

సర్వశిక్ష అభియాన్ పథకంలో భాగంగా పాఠశాల భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఉమ్మడి మండలంలోని కందూర్, అడ్డాకుల, తుంకిలీపూర్ పోల్కంపల్లి గ్రామాల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయి.

గ్రామపంచాయతీ భవనాల మాటేమిటి?

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మూడు గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కొమిరెడ్డి పల్లి, కందూర్, నిజాలపూర్, గ్రామాలలో భవనాల నిర్మాణం వేగంగా పూర్తిచేయాలని సంకల్పించాం.

నిర్మాణాల విషయంలో పర్యవేక్షణ ఎలా ?

ఏఈ: నిర్మాణాలు జరుగుతున్న గ్రామాలకు ప్రతి రోజు వెళ్తున్నాం. నాణ్యత లోపిస్తే మీరే భాద్యత వహించాల్సి వస్తుందని, కాంట్రాక్టర్లకు స్పష్ఠం చేశాం. ప్రతి రోజు సమాచారం ఇవ్వకుండా తనిఖీ చేస్తున్నా. స్థానికంగా ప్రజాప్రతినిధులు పనులను పర్యవేక్షించాలని సూచించాం. నాణ్యత విషయంలో రాజీపడం.

సీసీరోడ్ల బిల్లులు చెల్లించారా ?

ఉపాధిహామీ పథకం నిధులు 80 శాతం మంజూరయ్యాయి. వీటిలో 20 సోషల్ ఆడిట్ పూర్తయ్యాక గ్రామ పంచాయతీల ఖాతాలో జమ అవుతాయి. మిగతా 20 శాతం ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా అందాల్సి ఉన్నది. ఆ నిధులు వస్తే వెంటనే చెల్లిస్తాం.

రాఖీ కానుకగా హెల్మెట్


పదర: ఈ నెల 7న జరిగే రాఖీ పండగకు సోదరులకు రాఖీతో పాటు హెల్మెట్‌ను కానుకగా ఇవ్వాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

సినిమా గైడ్



రాఘవేంద్ర : నిన్నుకోరి

కూరగాయల ధరలు



రూపాయల్లో..

పచ్చిమిర్చి	90	కాకరకాయ	40
టమాట	40	చౌవులకాయ	30
వంకాయ	30	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	10
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవరసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పరిహారం పెంపునకు కృషి

- ఇతర ప్రాంత వాసులే కావాలని చేస్తున్న రాజకీయం
- భూసేకరణలో గతంలో ప్రతిపక్షాలు రాజకీయం చేయలేదు
- రెచ్చగొట్టే విధంగా వ్యవహరించొద్దు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి


విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా జడ్చర్ల మండలంలో నిర్మించే ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు పరిహారం పెంపునకు కృషి చేస్తానని రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అన్నారు. నిర్వాసితులతో జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌తో కలిసి మాట్లాడారు. ఎకరాకు రూ 5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు పరిహారం చెల్లించనున్నట్లు కలెక్టర్ వెల్లడించాడన్నారు. అయినా పరిహారం పెంచేందుకు ప్రయత్నిస్తానని చర్చించిన రోజునే నిర్వాసితులకు సూచించానని బుధవారం జడ్చర్లలో మంత్రి విలేకరులకు వివరించారు. ఇతర ప్రాంతాలకు చెందిన వారి భూములు ఉన్నాయని, వారే కావాలని రాజకీయం చేస్తున్నారని, వీరికి తోడు మరికొందరు జతయ్యారని విమర్శించారు. గత ప్రభుత్వాలు భూసేకరణ చేపట్టిన సందర్భంలో ప్రతిపక్షాలు రాజకీయం చేయలేదని సూచించారు. నిర్వాసితులను పక్కదోవ పట్టించేందుకు కావాలనే రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో ముంపునకు గురవుతున్న ఉదండాపూర్, వల్లూరు గ్రామాలకు చెందిన 90శాతం గ్రామస్థులు, ప్రభుత్వానికి పూర్తి మద్దతుగా ఉన్నట్లు స్పష్టం చేయడంతో పాటు సర్వే పనులకు సంబంధించిన ప్రక్రియకు పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు. గతంలో భూసేకరణ చేపట్టిన సందర్భంలో ఎకరాకు కేవలం 30వేల నుంచి 40వేల రూపాయలు మాత్రమే చెల్లించిందని, నాడు అప్పటి ముఖ్యమంత్రిని కలిసి, పరిహారం పెంపు కోసం ఎందుకు ప్రయత్నించలేదని ప్రశ్నించారు. ప్రాజెక్ట్ నిర్మించుకుంటే జడ్చర్ల ప్రాంతమంతా సస్యశ్యామలం అవుతుందని, అందుకు ప్రతిపక్షాలు సైతం సహకరించి, కలిసిముందుకు రావాలని హితవు పలికారు. ముంపునకు గురవుతున్న గ్రామాల్లో ఇంటి విలువతో పాటు అదనంగా రూ.12లక్షల 50వేలు ఒకే కుటుంబంలో రెండు కుటుంబాలుంటే మరో రూ.12లక్షల50వేలు చెల్లిస్తున్నట్లు వివరించారు. అదే కుటుంబంలోని యువతి, యువకులకు అదనంగా రూ.1లక్ష20వేల ఇవ్వనున్నట్లు వివరించారు. అలాగే బాదేపల్లి పాతబజారు సమీపంలోని శ్రీరంగనాయకస్వామి గుట్టను యాత్రస్థలంగా రూపుదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

జలదోపిడీని అడ్డుకుంటాం

- కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి


జలదీక్షలో మాట్లాడుతున్న వంశీచంద్‌రెడ్డి

వంగూరు : ఉల్పర రిజర్వాయర్ ద్వారా నల్గొండకు సాగునీరు తీసుకెళ్లడంతో ఈ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని, జలదోపిడీని అడ్డుకుంటామని కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి అన్నారు. బుధవారం వంగూరులోని తహసీల్దార్ కార్యాలయం వద్ద అక్రమ సాగుజలాల దోపిడీపై ఒక్కరోజు జల దీక్ష చేపట్టారు. కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డితో పాటు అచ్చంపేట, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, యడ్మ కిష్టారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి మాట్లాడారు. కేఎల్ఐ ద్వారా కల్వకుర్తి ప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడారు. ఉల్పర రిజర్వాయర్ ద్వారా రూ.12 వేల ఎకరాల సాగు భూమి ముంపునకు గురవుతుందని, భూములు కోల్పోయినప్పటికీ ఈ ప్రాంతానికి సాగునీరు అందించకుండా నల్గొండకు నీళ్లు తీసుకుని పోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

వం గూరు మండలంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించిన తర్వాతనే నల్గొండకు నీళ్లు తీసుకుపోవాలని అలా జరగని పక్షంలో ప్రాజె క్టు నిర్మాణాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే యడ్మ కిష్టారెడ్డి మా ట్లాడుతూ ఈ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని అన్నారు .సమిష్టిగా ఉద్యమించి సాగునీరు సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంద ని కిష్టారెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు మల్లయ్య యాదవ్, నాయకులు సత్యనారాయణ, వెంకట్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

బస్సు కోసం విద్యార్థుల రాస్తారోకో


రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు

నారాయణపేట రూరల్: పాఠశాల సమయంలో మండలంలోని పేరపళ్ళ మీదితండా స్టేజీ దగ్గర బస్సులు ఆపడం లేదని, తమ తండాకు ప్రత్యేక షెటిల్ బస్సును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు బుధవారం స్టేజీ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల సమయంలో మద్దూర్, వత్తుగుండ్ల మీదుగా వచ్చే రెండు బస్సుల్లో ఒకటి మీదితండా స్టేజీ వద్ద ఆపకపోవడంతో ఒకే బస్సులో విద్యార్థులు సరిపడక టాప్‌సర్వీస్‌తో నరక యాతన అనుభవిస్తున్నామన్నారు. ఏ క్షణంలో ఏప్రమాదం జరుగుతుందోనన్న భయాందోళనలో పాఠశాలకు వెళ్ళాల్సిన దుస్థితి నెలకొందన్నారు. మీది తండా నుంచి దాదాపు 150మంది వరకు విద్యార్థులు పాఠశాలలకు వెళ్తున్నారని తమకోసం ప్రత్యేకంగా నారాయణపేట నుంచి మీదితండాకు షెటిల్ బస్సును ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. విషయం తెలుసుకున్న టీఎ-2 కవితా రాథోడ్ ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చూస్తామని హామీనివ్వడంతో విద్యార్థులు రాస్తారోకోను విరమించారు.

'కల్వకుర్తికి సాగునీరందిస్తాం'

మిడ్జిల్ : కేఎల్ఐ ద్వారా కల్వకుర్తి ప్రాంత రైతులకు సాగునీరందించడమే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న కేఎల్ఐ పనులను కల్వకుర్తి ప్రాంత విద్యార్థులకు చూపించేందుకు బుధవారం చిల్వేర్ గ్రామ శివారులోని దుందుబీవాగుపై నిర్మిస్తున్న కేఎల్ఐ ఆక్విడేట్ వద్దకు చేరుకున్నారు. ఆక్విడేట్ పనులు జరుగుతున్న తీరును విద్యార్థులకు వివరించారు. రాష్ట్రంలోని గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టులు నిర్లక్ష్యమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎవరూ అపలేరని, అడ్డుకునేందుకు కుట్రలు పన్నితే ప్రజలే బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట కల్వకుర్తి జెడ్పీటీసీ ఆశోక్‌రెడ్డి, ఎంపీపీ రామేశ్వరమ్మ, నగరపంచాయతీ కౌన్సిలర్ బృంగి ఆనంద్‌కుమార్, వైస్ ఎంపీపీ పర్వతాలు గౌడ్, కల్వకుర్తి టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌గౌడ్, సర్పంచుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి రాములు, విద్యార్థులు ఉన్నారు.

విభజించి పాలిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే చిన్నారెడ్డి

పెబ్బేరు: రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విభజించి పాలిస్తుందని ఎమ్మెల్యే చిన్నారెడ్డి ఆరోపించారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ భవనంలో బుధవారం విలేఖర్లతో మాట్లాడారు. ప్రభుత్వం ఉతర తెలంగాణ మీద ఉన్న ప్రేమ దక్షిణ తెలంగాణ మీద లేదని ఆరోపించారు. 90 శాతం నీటి వసతి ఉన్న కరీంనగర్ జిల్లా శ్రీరాంసాగర్ పునరుజ్జీవనికి రూ.2వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించిందని, వెనకబడిన ఉమ్మడి పాలమూరు జిల్లా లో కేవలం 14 శాతం మాత్రమే నీటి వసతి కలిగి ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని జూరాల, ఆర్డీఎస్‌లను రీడిజైన్ చేయాలని డిమాండ్ చేశారు. జూరాల ప్రాజెక్టు 18 టీఎంసీల అనుమతి ఉన్నా 9 టీఎంసీని కూడా వినియోగించుకోలేని పరిస్థితిలో ఉన్నామని గుర్తు చేశారు. రెండు ప్రాజెక్టుల ద్వారా 3 లక్షల 40 వేల ఎకరాలకు సాగునీరు అందివచ్చని అన్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం స్పందించి జూరాల, ఆర్డీఎస్ పునరుజ్జీవం పోసి లిఫ్టులు ఏర్పాటు చేసి ఫీడర్ కాలువ ద్వా రా నీరు అందించి రైతులకు న్యాయం చేయాల న్నారు. సమావేశంలో ఆయనతో పాటు సర్పం చు అక్కిసుశీల, హరిశంకర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, సురేందర్‌గౌడ్, మన్నెం, రాజశేఖర్, ఎల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

చిన్నపొర్లలో హరితహారంపై గ్రామసభ

- మొక్కలు ఎండుతున్నాయని వాదనకు దిగిన రైతులు



చిన్నపొర్ల గ్రామసభలో రైతులకు జాబ్‌కార్డులు అందిస్తున్న అధికారులు

ఊట్కూర్: మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో బుధవారం సాయంత్రం అధికారులు హరితహారం కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించారు. సభ ప్రారంభం కాగానే కొందరు రైతులు మొక్కలు ఎండిపోతున్నాయని, వాటి సంరక్షణ ఎలా.? అంటూ అధికారులతో వాదనకు దిగారు. రైతులే నీళ్ల పోసుకుని సంరక్షించుకోవాలని చెప్పినా వినకపోవడంతో తహసీల్దార్ తిరుపతయ్య కలుగజేసుకొని నచ్చజెప్పారు. అనంతరం ఏపీవో జయమ్మ మొక్కల పెంపకం అవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, ఏపీఎం నర్సిములు, ఏఓ రాజేష్‌ఖన్నా, ఏఈలు జగత్‌చంద్ర, వెంకటేష్ సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సిములు, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, అరుణ, మహిళా సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

- మొక్కల సంరక్షణపై యార్డు ప్రత్యేక దృష్టి
- పర్యవేక్షణ బాధ్యతలను చూసుకుంటున్న సిబ్బంది



మార్కెట్ ఆవరణలో ఏపుగా పెరిగిన మొక్కలు



కార్యాలయం ముందు పెంచుతున్న పూల మొక్కలు

మార్కెట్ అంతా పచ్చదనమే..

కోస్గి: ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంతో నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. నాటిన మొక్కలను కాపాడుతూ అవి వృక్షాలుగా పెరిగేదాకా సంరక్షణ చేస్తూ హరితహారం లక్ష్యాన్ని కాపాడుతూ వస్తున్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో దాదాపు పదెకరాల సువిశాలమైన స్థలం ఉండటంతో గత మూడు విడతల హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కల సంరక్షణకు అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని గ్రూప్‌లుగా ఏర్పాటుచేసి ఒక్కో మొక్క బాధ్యతను వారికప్పగించారు. దాదాపు 2వేల మొక్కలను నాటి చుట్టూ రక్షణ కోసం కంచెను ఏర్పాటుచేసి పశువుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మొదటి విడతలో నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా మారాయి. కార్యాలయం ముందు నాటిన పూల మొక్కలతో ఆహ్లాదకరమైన వాతావరణం కన్పిస్తోంది. వర్షాకాలంలో నాటిన మొక్కలకు వేసవికాలంలో బిందెలతో ప్రతిరోజు నీళ్ల పోస్తున్నారు. నాటిన మొక్కలను సిబ్బంది రోజువారీగా పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. మార్కెట్ అధికారులు సిబ్బంది సహకారంతో ఆకుపచ్చని మార్కెట్‌గా మార్చేందుకు తోడ్పాటును అందిస్తున్నారు.

సిబ్బంది సహకారంతో ముందుకు..

హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలను జాగ్రత్తగా పెంచుతున్నాం. 2వేలకు పైగా మొక్కలను నాటాం. ప్రతిరోజు సిబ్బంది మొక్కల పెంపకంపై జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వారి సహకారంతోనే ముందుకు వెళ్తున్నాం.

- దేవదత్తు, మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్, కోస్గి

మినీ వాటర్ ట్యాంకు ప్రారంభం



ట్యాంకును ప్రారంభిస్తున్న నాయకులు

మక్తల్: స్థానిక 6వ వార్డులో మినీ వాటర్ ట్యాంకును డీసీఎంఎస్ చైర్మన్ నిజాంపాషా, సర్పంచ్ భాగ్యమ్మలు బుధవారం ప్రారంభించారు. 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ట్యాంకును నిర్మించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, ఉపసర్పంచ్ కట్టా సురేష్, వార్డు సభ్యురాలు శంకరమ్మ, నాయకులు బోయరవి, దావుద్, నారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



కొత్తపల్లిలో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులు

ఊట్కూర్: మండలంలోని బిజ్వార్ గ్రామ పంచాయతీ పరిధిలో గల కొత్తపల్లి గ్రామంలో బుధవారం 14వ ఆర్థిక సంఘం నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ శివలింగమ్మ పూజ నిర్వహించి, పనులు మొదలుపెట్టారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, నాయకులు ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

- ఇంటర్వ్యూ

ముంగిమళ్ల గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- సర్పంచ్ నర్సమ్మ



కోస్గి : గ్రామ అభివృద్ధికి చర్యలు తీసుకుంటూ, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ముంగిమళ్ల సర్పంచ్ నర్సమ్మ బుధవారం 'ఆంధ్రజ్యోతి'కిచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

గ్రామ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ, గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నాం.

ఇప్పటివరకు ఏఏ పనులు చేపట్టారు.?

ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం, అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాం.

తాగునీటి సమస్య ఉందంటున్నారు.?

సమస్య ఉన్న మాట వాస్తవమే. సమస్య పరిష్కారానికి ముంగిమళ్లలో మూడు బోర్లు, అనుబంధ గ్రామం మడుగోనిబావిలో ఒక బోరును వేయించాం.

సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఎలాంటి పనులు చేపట్టారు.?

గ్రామంలో వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు ఆసరా పథకంలో పింఛన్‌లు అందించాం. సీసీ రోడ్లు, తాగునీటి వసతిని కల్పించడం జరిగింది.

అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారా.?

ముక్తిపాడు గేటు నుంచి ముంగిమళ్ల వరకు బీటీ రోడ్డు, వాగుపై పూర్తి స్థాయి వంతెన, అదనపు తరగతి గదుల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపించాం.

మారెమ్మ దేవత ఆలయ నిర్మాణానికి భూమిపూజ

మాగనూర్: గ్రామ శివారులో వెలిసిన మారెమ్మ దేవాలయ నిర్మాణం కోసం బుధవారం సర్పంచ్, పూలావతి, ఆలయ కమిటీ సభ్యులు భూమిపూజ నిర్వహించి, మాట్లాడారు. కార్యక్రమంలో సభ్యులు ఆంజనేయులు, కృష్ణయ్య, వాకిటి శ్రీనివాసులు, మధుసూదన్ రెడ్డి, సురేందర్‌గౌడ్, వాకిటిమారెప్ప, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష బిల్వార్చన

మక్తల్: స్థానిక ఆజాద్‌నగర్ ఉమా మహేశ్వర దేవాలయంలో బుధవారం లక్ష బిల్వార్చన కార్యక్రమం ఘనంగా జరిగింది. తెల్లవారుజామున పూజారి సిద్రామయ్యస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం 150 మంది మహిళలచే లక్ష బిల్వార్చనను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అక్కల సత్యనారాయణ, బి.శ్రీనివాసులు, ఆంజనేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'అదనపు గదులను నిర్మించాలి'

కృష్ణ: మండల కేంద్రంతో పాటు, హిందూపూర్ తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు గదులను నిర్మించాలని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు జిందప్ప, తిమ్మప్పలు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంజూరైన పాఠశాలల్లో నిర్మాణ పనులను అసంపూర్తిగా వదిలేశారని, ఏళ్లు కావస్తున్నా ఈ పనులు ముందుకు కొనసాగక విద్యార్థులు ఆరుబయట విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారని వారు వివరించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని వారు కోరారు.

పగిడిమారి గ్రామంలో చోరీ

ఊట్కూర్: మండలంలోని పగిడిమారి గ్రామంలో మంగళవారం రాత్రి పక్కపక్కనే ఉన్న రెండు ఇళ్లల్లో చోరీ జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. పగిడిమారికి చెందిన మహిముద్‌అలీ మంగళవారం రాత్రి తనకున్న రెండు గదుల్లో ఒక గదికి తాళం వేసి మరో గదిలో కుటుంబ సభ్యులతో కలిసి నిద్రపోయాడు. తెల్లవారుజామున చూడగా తాళం వేసిన గది తెరిచి ఉండటంతో లోపలికి వెళ్లి చూశాడు. పెట్టెలో ఉంచిన అరతులం బంగారం, 25తులాల వెండి, దుబాయి నుంచి తెచ్చిన మూడు గడియారాలు, మూడు సెల్‌ఫోన్లతో పాటు, రూ.15వేల నగదు చోరీ జరిగిందని గుర్తించాడు. అలాగే, పక్కనే ఉన్న మంగలి చంద్రప్ప కూడా తన ఇంట్లో 2తులాల బంగారం, 20తులాల వెండి పోయిందని గుర్తించాడు. బాధితులు బుధవారం సాయంత్రం ఊట్కూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. హెచ్ సీ గోపాల్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు.

'తల్లిపాలే పిల్లలకు ఆరోగ్యకరం'

ఊట్కూర్: మండల కేంద్రంలోని ఒకటవ నెంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్‌చంద్ర హాజరై, మాట్లాడారు. పుట్టిన ప్రతి పిల్లవానికి తల్లిపాలు ఇవ్వాలని, తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తితో పాటు పిల్లలు ఎదగడానికి తోడ్పడే పోషక విలువలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నిఖిత, ఉపాధ్యాయురాలు మాధవి, ఆరోగ్యశ్రీ కార్యకర్త సురేష్, అంగన్‌వాడీ టీచర్ వెంకటేశ్వరమ్మ, ఆయా అంజిలమ్మ తదితరులున్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



విద్యార్థులకు దుస్తులు అందిస్తున్న ఎంఈఓ అంజలిదేవి

కోస్గి: గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తిని వెలికితీయాలని ఎంఈఓ అంజలిదేవి సూచించారు. బుధవారం మండలంలోని కడంపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. అనంతరం ఆమె పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజేందర్‌రావు, ఎస్ఎంసీ చైర్మన్ రాజు, ఉపాధ్యాయులు నిర్మల, ఇందిర, స్వప్న, ప్రసన్నలక్ష్మీ, నారాయణమ్మ, పాఠశాల సలహాదారులు నర్సిములు, ఆచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

14వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

మక్తల్: ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ చేపట్టిన దీక్షలు బుధవారం 14వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సమితి నాయకులు కర్రెం అంజి, నారాయణ, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

నర్వలో: తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు బుధవారం రెండో రోజుకు చేరుకున్నాయి. రిలే దీక్షలో శరణప్ప, చంద్రకాంత్, నర్సిములు, కురుమూర్తి, తదితరులు కూర్చోగా, పలువురు నాయకులు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, వెంకటయ్య, రాములు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

మక్తల్
వెంకటరమణ: డీజే దువ్వాడ జగన్నాథమ్
రాఘవేంద్ర : దంగల్
మద్దూర్
సత్యనారాయణ : ఫిదా
కోస్గి
శ్రీలక్ష్మి : గౌతమ్‌నంద

శ్రావణ మాస పూజలు

దామరగిద్ద: శ్రావణ మాసం సందర్భంగా మండలంలోని క్యాతన్ పల్లి వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. స్వామికి ప్రత్యేక అలంకరణల మధ్య పూజలు నిర్వహించారు. శాశ్విత రుద్రాభిషేకం,త్రికాల పూజ, భక్తులకు తీర్థ ప్రసాదం, అన్నదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కొన సాగుతున్న రెవెన్యూ సర్వే

దామరగద్ద: మండలంలోని సజనాపూర్, ఇట్లాపూర్ గ్రామా లలో బుధవారం రెవెన్యూ రికార్డుల శుద్ధికరణ సర్వే కొన సా గింది. ఆయా గ్రామాల్లో 103 ఇళ్లను పరిశీలించి రైతులవద్ద నుంచి పలు సమస్యలను అడిగి రెండో దఫాలో జరిగే గ్రామ సభలో వీటిని పరిష్కరించ నున్నట్లు తహసీల్దార్ బాలాజీ తెలిపారు.

లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ

ధన్వాడ: మండలంలోని గోటూర్, కొండ్రాన్ పల్లి గ్రామాలకు కలిపి 51మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశామని పశువైద్యాధికారిణి దివ్యభారతి తెలిపారు. బుధవారం ఆంధ్రజ్యోతితో ఆమె మాట్లాడారు.

పత్తి పంటకు జింగి తెగులు

ధన్వాడ: గత పక్షం రోజుల నుంచి వర్షాలు కురవక పోవడంతో ధన్వాడ, కంసాన్ పల్లి,రాం కిష్టాయిపల్లి, గున్ముక్ల గ్రామాలలో పత్తి పంటకు జింగి తెగుళ్లు సోకింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలని పలువురు కోరుతున్నారు.

తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

మరికల్: స్థానికంగా హెల్త్ సబ్‌సెంటర్‌లో బుధవారం తల్లిపాల వారోత్సవాలను అంగన్ వాడీ టీచర్ భారతమ్మ ప్రారంభించి మా ట్లాడారు. తల్లిపాలను పిల్లలు పుట్టినప్పటి నుంచి ఏడు నెలల వ రకు ఇవ్వాలన్నారు. ఆరు నెలలు దాటిన పిల్లలకు ఇతర పౌష్టిక పదార్థాలు తినిపించాలన్నారు.తల్లిపాల వారోత్సవాలపై ప్రతి ఒక్కరికి అవగాహనకల్పించాలన్నారు. ఆశా, ఏఎన్ ఎంలు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలంటే మొక్కలు నాటాలి

ధన్వాడ: కరువు పరిస్థితులు పోయి వర్షాలు కురియాలంటే పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ఎంపీడీఓ శశికళ కోరారు. బుధవారం కిష్టాపూర్‌లో జరిగిన గ్రామ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. నాటిన మొక్కలను రక్షించేందుకు ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలన్నారు. ఈఓపీఆర్డీ కాశప్ప, ఏపీఓ సిద్దేశ్వర్, సర్పంచ్ ఏ.లక్ష్మి, ఎంపీటీసీ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో చేరిన వారు బీజేవైఎం కార్యకర్తలు కాదు

నారాయణపేటటౌన్: టీఆర్ఎస్‌లో చేరిన బీజేవైఎం కార్యకర్తలు కాదని బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ కమ లాపూర్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. పత్రికల్లో ప్రకటన లు రావడం టీ ఆర్ ఎస్‌దిగజారుడు రాజకీయానికి నిదర్శనమన్నారు. బీజే వైఎం ప్రధాన కార్యదర్శి వెంక, నవీన్ కుమార్ ఉన్నారు.

చలోఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

దామరగిద్ద: ఏబీసీడీల ఎస్సీ వర్గీకరణ బిల్లును వ్యతిరేకిస్తు ఈనెల 8 నుంచి మూడ్రోజుల పాటు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు నియోజకవర్గ కన్వీనర్ గ్యాంగి హన్మంతు కోరారు. బుధవారం స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హన్మంతు, భీంపప్ప, నారా యణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం

నారాయణపేటరూరల్: ఉద్యానవనశాఖలో ఉద్యోగాల కల్పించాలని డిమాండ్ చేస్తూ గత 26రోజులుగా హైదరాబాద్ రాజేంద్రనగర్ హార్టికల్చర్ యునివర్సిటీలో విద్యార్థుల ధర్నాకు సంఘీభా వం తెలిపేందుకు వెళ్ళిన తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తో పాటు నాయకులను అరెస్ట్‌చేయడం అప్రజాస్వామికమని మండల అధ్యక్షుడు బోయ తిర్మలయ్య బుధవారం ఒకప్రకటనలోఖండించారు.

డీలర్లకు కమీషన్లకు బదులు వేతనాలు ఇవ్వాలి

నారాయణపేటరూరల్: డీలర్లకు కమీషన్లకు బదులు వేతనాలు ఇవ్వాలని ఆసంఘం రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్, వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్‌లు బుధవారం ఒకప్రకటనలో డిమాండ్ చేశారు.

ఏకరూప దుస్తుల పంపిణీ

నారాయణపేటరూరల్: మండల పరిధిలోని శేర్నపల్లి పంచాయతీ కొత్తపల్లి తండా ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈసదర్భంగా ఎస్ఎంసీ చైర్మెన్ చందర్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలకు అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులు చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు శేర్ కృష్ణారెడ్డి, ప్రకాశ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

నారాయణపేటరూరల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎంపీడీఓ సి.వెంకటయ్య అన్నారు. బుధవారం మండలంలోని కొల్లంపల్లి గ్రామంలో నిర్వహించిన హరితహారం గ్రామసభలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ సిద్దిమణెమ్మ, ఎంపీటీసీ బస్వరాజ్, నాయకుడు సిద్ధివడెప్ప పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల్లో జాడ ఎక్కడ..?

● పట్టించుకోని స్త్రీశిశు సంక్షేమ శాఖ

నారాయణపేటటౌన్: నారాయణపేట పట్టణ, మండలంలో తల్లిపాల వారోత్సవాల జాడ కన్పించడంలేదు. వారంరోజులు స్త్రీశిశు సంక్షేమ శాఖా ఆధ్వర్యంలో గర్భి ణులు, బాలింతలకు తల్లిపాలవిశిష్టతనువివరించి అంగన్ వాడీ కేంద్రాల్లో సదస్సులు, ర్యాలీలు చేపట్టాలి. కానీ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమై రెండో రోజు అయి నా ఎక్కడా కార్యక్రమాలు చేపట్టిన దాఖ లాలు కన్పించడం లేదు. తల్లిపాల ఆవశ్యకత, పాలు ఇవ్వడంపై మహిళ ల్లోని అపోహలను తొలగించాల్సిన అవసర ముంది. అందుకే ప్రతిఏడాది ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారో త్సవాలను నిర్వహిస్తారు. కానీ అధికారుల నిర్లక్ష్యమో ఏమో తెలియదు కానీ పేటతో పాటు మండలంలో ఎక్కడా కూడా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించక పో వడం విశేషం. సురక్షిత విధా నాలు అనుసరించడం, ము ర్రుపాలు పట్టడడంలో ప్రజల్లో అవగాహన పెరగడంలేదు. అందుకే ఇలాంటి వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. కానీ అధి కారుల నిర్లక్ష్యం కారణంగా అవ గాహన కార్యక్రమాలు సైతం చేపట్టడంలేదు. ఐతే ఈసారి అధికార్లు గతం కంటే ఈసారి భిన్నంగా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. కానీ కార్యక్రమం ప్రారం భమై రెండ్రోజులు అయినా తల్లిపాల వారో త్సవాలు నిర్వహించ లేదంటే ఐసీడీఎస్ అధికారులు, అంగన్ వాడీ టీచర్లు ప్రభు త్వ కార్యక్రమాలు చేపట్టడంలో ఎంతశ్రద్ధ వహిస్తు న్నారో ఇట్టే అర్ధమౌతుంది. ఈ విషయమై ఐసీడీఎస్ సీడీపీఓ ఎలిజబెత్ ను అడగ్గా తాను ఓ కేసులో హైకోర్టులో ఉన్నట్లు సమాచార మిచ్చారు. మరో సీఓను అడగ్గా జిల్లా కేంద్రంలో ఓ సమావేశంలో ఉన్నామన్నారు. ఐతే వారం రోజుల్లో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం ఎప్పుడైనా చేపట్టవచ్చు అన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాల్లో పార్టీనాయకుల భాగస్వామ్యం తగదు

నారాయణపేటరూరల్:పేటమండలంలో ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికార టీఆర్ఎస్ పార్టీ నాయకుల పెత్తనం పెరిగి విపక్ష ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి ప్రాధాన్యత తగ్గిస్తున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు భైరంకొండ సాయిబన్న, ఉపాధ్యక్షుడు దానపోళ్ల కతలప్పలు విమర్శించారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి అధికారిక టీఆర్ఎస్‌లో చేరాక ప్రభుత్వ కార్యక్రమాలను పూర్తిగా పార్టీ కార్యక్రమాలుగా మార్చేస్తున్నారని ఆరోపించారు.

ఎల్‌డీపీలను తొలగించాలని డీటీసీపీ డైరెక్టర్‌కు వినతి

నారాయణపేటటౌన్:ప్రభుత్వం మున్సిపల్ లైసెన్స్ సర్వేయర్లకు, ఇంజనీయర్లకు నూతనంగా కామన్ అఫిడవిట్ విధానం ఏర్పాటు చేయడం తగదని బుధవారం హైదరాబాద్‌లోని డీటీసీపీ డైరెక్టర్ విద్యాసాగర్‌కు జిల్లా మున్సిపల్ లైసెన్స్ సర్వేయర్లు, ఇంజనీయర్లు వినతిపత్రం అందించి మాట్లాడారు.

13వ వార్డులో బోరు డ్రిల్

నారాయణపేటటౌన్: స్థానికంగా 13వ వార్డులో నెలకొన్న నీటిఎద్దడిని పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో మున్సిపల్ వైస్ చైర్మన్ నందు నామాజీ బోరును డ్రిల్ చేయించగా రెండు ఇంచుల నీరు పడ్డాయని ఆయన తెలిపారు. దీంతో వార్డులో తాగునీటి సమస్య తీరిందన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు

ఎమ్మెల్యే, చైర్‌పర్సన్ , కౌన్సిలర్లు హాజరు

నారాయణపేట: స్వకుళ్ సాళి సమాజం (చేనేత) పట్టణ శాఖా ఆధ్వర్యంలో స్థానిక మాతా మరిగమ్మ దేవాలయంలో జీహ్వేశ్వర్ స్వామి, వినాయకుడు, ఈశ్వరుడు, నంది విగ్రహం ప్రతిష్ఠాపన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఏడు మంది దంపతులు యజ్ఞకార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ ప్రతిష్ఠాపన ఉత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఎస్ ఆర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్ , కౌన్సిలర్ అక్క మహదేవి కడ్లప్ప, తెలంగాణ స్వకుళ్ సాళి సమాజం అధ్యక్ష కార్యదర్శులు మనోహర్ గుండా, దశరథ్ ఏక్బోటే, విశ్వనాథ్ కళ్యాణి, రాంచందర్ సాఖరే తదితరులు పాల్గొన్నారు.



శివ లింగానికి హారతినిస్తున్న ఎమ్మెల్యే, చైర్‌పర్సన్ , కౌన్సిలర్లు

గుండెపోటుతో వలస కూలీ మృతి

నారాయణపేటరూరల్: మండల పరిధిలోని కొల్లంపల్లి పంచాయతీ వందరగుట్ట తండాకు చెందిన వలసకూలీ దేవ్లానాయక్ (38) ముంబాయిలో బుధవారం ఉదయం మృతి చెందాడు. గ్రామస్తుల కథనం మేరకు వివరాల్లోకి వెళితే గత 15ఏళ్ల క్రితం ముంబాయికి వలస వెళ్లిన దేవ్లానాయక్ కొబర్‌కర్నెల పని చేస్తున్నాడు. బుధవారం ఎదలో నొప్పిరావడంతో కుటుంబీకులు చికిత్సల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తండావాసులు తెలిపారు. మృతుడికి భార్య ఉమతో పాటు ముగ్గురు ఆడ, ఇద్దరు మగ సంతానం ఉన్నారు. వందరగుట్ట తండాలో విశాద చాయలు అలుముకున్నాయి.

మిజిల్స్ రుబెల్లాతో జాగ్రత్తలు తీసుకోవాలి

నారాయణపేటరూరల్: మిజిల్స్ రుబెల్లాతో తట్టు, రుబెల్లా లాంటి ప్రాణాంతక వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోటకొండ పీహెచ్‌సీ సూపర్ వైజర్ గోవిందరాజు, ఏఎన్ఎం ఇందిరలు సూచించారు. బుధవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలంలోని పేరపళ్ల, అమ్మిరెడ్డిపల్లి పంచాయతీ బసిరెడ్డిపల్లిలో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు.

హాజ్ యాత్రికులను సన్మానించిన ఎమ్మెల్యే

నారాయణపేట: హాజ్ యాత్రకు వెళ్తున్న మహ్మద్ కలీం కుటుంబ సభ్యులకు బుధవారం స్థానికంగా టీఆర్ఎస్ కౌన్సిలర్ అమీరుద్దీన్ నివాసం దగ్గర శాలువా, పూలమాలలతో మనంగా ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి సత్కరించి మాట్లాడారు. హాజ్ యాత్ర సవ్యంగా జరగాలని ఆకాంక్షిస్తు నారాయణపేట అభివృద్ధితో పాటు తాగునీటి ఎద్దడి నివారణ కోసం సంవృద్ధిగా వర్షాలు కురియాలని అల్లాను ప్రార్ధించాలని హాజ్ యాత్రికులను కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్ , మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్, టీఆర్ఎస్ నాయకులు డా.పి. నర్సింహారెడ్డి, రాజా వర్ధన్ రెడ్డి, మారుతి తదితరు పాల్గొన్నారు.

గర్భిణుల ఇక్కట్లపై చలించిన ఎమ్మెల్యే

పేట ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్ కోసం నవోదయ నుంచి ఇద్దరు డాక్టర్లు

నారాయణపేట: నవ మాసాలను మోసే గర్భిణుల ఇక్కట్లపై ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి చలించి పోయారు. పేట ఏరియా ఆసుపత్రిలో ప్రతి బుధవారం స్కానింగ్ చేసు కునే ందుకు పరిసర ప్రాంతాలనుంచి పెద్దఎత్తున గర్భిణులు వచ్చి రెండు మూడ్రోజులు నిరీక్షించి తీవ్ర ఇబ్బందులకు లోనయ్యే వారు. గర్భిణుల ఇబ్బందులను అదిగమించేం దుకు ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి కర్ణాటక రాయిచూర్‌లోని నవో దయ ఆసుపత్రికి చెందిన ఇద్దరు డాక్టర్లు అపర్ణ, సింధూలు బుధవారం పేట ఆసుపత్రికి చేరుకొని గర్భిణులకు స్కానింగ్ చేశారు. ఇక నుంచి ప్రతి బుధవారం రాయిచూర్ నుంచి నవోదయ ఆసుపత్రి డాక్టర్లు వచ్చి స్కానింగ్ చేసి గర్భిణుల ఇబ్బందులను తొలగిస్తారని స్థానిక వైద్యసిబ్బంది పేర్కొన్నారు.



స్కానింగ్ కోసం నిరీక్షిస్తున్న గర్భిణులు

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	గౌతమ్‌నంద
మహేశ్వరి	వాసుకి
బాబా 70 ఎంఎం	ఫిదా
బాబా 35 ఎంఎం	నిన్నుకోరి..

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	50	బెండకాయ	40
క్యాప్సికమ్	50	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	60	చిక్కుడు	40
పాలకూర	30	బీర్నీస్	60
క్యాబేజీ	40	క్యారెట్	80
వంకాయ	50	చౌకకాయ	30

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా..
మాకు ఉప్పందించండి..

నారాయణపేట టౌన్	94408 35607
నారాయణపేట రూరల్	94408 73284
ధన్వాడ	77025 07787
మరికల్	90526 54483
దామరగిద్ద	90001 84665
కోయిలకొండ	94415 43689
కోయిలకొండ రూరల్	76739 77690

భీమా లిఫ్టు నీటితో

గొలుసు కట్టు చెరువులన్నీ నింపుతాం

● దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



లిఫ్టు స్విచ్ ఆన్ చేస్తున్న ఎమ్మెల్యే

కొత్తకోట: భీమా లిఫ్టు ద్వారా గొలుసు కట్టు చెరువులను నీటితో నింపి మొత్తం ఆయకట్టును సాగులోకి తీసుకొస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం భీమా ఎత్తిపోతల పథకం ఫేజ్- 2 లిఫ్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శంకరసముద్రం రిజర్వాయర్ బండ్ పూర్తి అయ్యి ఉంటే ఈ ఖరీఫ్‌లోనే ఎడమ, కుడి కాలువల ద్వారా నిర్దేశించిన ఆయకట్టుకు సాగునీరు ఇచ్చేవాళ్లమన్నారు. 24 గంటల విద్యుత్‌కు అనుమతి పొంది ఎడమ కాలువ పరిధిలోని 15వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జూరాల ప్రాజెక్టు ఎగువ నుంచి వరద వస్తే మూడు మోటర్లను రెగ్యులర్‌గా నడిపి సాగు నీటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. గతేడాది నియోజకవర్గంలో 20 చెరువులు నింపగా ఈ ఏడాది వంద చెరువులు నింపుతామన్నారు. అంతకు ముందు లిఫ్టు ద్వారా బయటకి వస్తున్న నీటికి పూజలు చేసి పూలు చల్లారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ గుంతమౌనిక, మదనాపురం మార్కెట్ చైర్మన్ రాజేశ్వరమ్మ, సర్పంచులు చెన్నకేశవరెడ్డి, బాలరాజు, బీమపల్లి నాయుడు, ఎంపీటీసీలు బాబురెడ్డి, సంజీవులు, సీడీసీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి, కొండారెడ్డి, భీంరెడ్డి, అలీమ్, మోహన్‌కుమార్, వెంకటన్నగౌడ్, ప్రశాంత్, శేఖర్‌గౌడ్, హరిశ్చంద్రారెడ్డి, కటిక శ్రీను, వాసీంఖాన్ తదితరులు ఉన్నారు.

పాలకుల వైఫల్యంతోనే

యువతకు ఉపాధి కరువు

● ఏఐవైఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు

గద్వాలటౌన్: పాలకులు అవలంబిస్తున్న లోపభూయిష్టమైన విధానాల వల్లే విద్య, ఉపాధి హక్కులకు యువత దూరమవుతున్నారని ఏఐవైఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్‌లు సంయుక్తంగా నిర్వహిస్తున్న సేవ్ ఇండియా, ఛేంజ్ ఇండియా లాంగ్ మార్చ్ పోస్టర్‌ను బుధవారం సీపీఐ కార్యాలయంలో విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారమే పరమావధిగా వ్యవహరిస్తున్న పాలకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమమార్గంలో సంపాదిస్తు తిరిగి అక్రమ మార్గంలో అధికారాన్ని దక్కించుకోవడమనే రాజకీయ క్రీడలో విలీనమై పోయారని ఆరోపించారు. యువతను, విద్యార్థులను చైతన్యవంతం చేసేందుకే తాము కన్యాకుమారి నుంచి హుస్సేనివాల పంజాబ్ వరకు జులై 15 నుంచి లాంగ్‌మార్చ్ ప్రారంభించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, ఉప్పేరు కృష్ణ, జహంగీర్, వెంకటేష్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

'యువత సన్మార్గంలో నడవాలి'

● నాగర్‌కర్నూల్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్

పాలెం (బిజినేపల్లి) : యువత సన్మార్గంలో నడిచినప్పుడే దేశ భవిష్యత్తు బాగుంటుందని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గంగారం అన్నారు. బుధవారం మండలంలోని పాలెం శ్రీవెంకటేశ్వర డిగ్రీ, జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గంగారం మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల యువత పెడదారిన పడుతున్నారని అలా చేయకుండా సన్మార్గంలో నడిచి బంగారు బాటలు వేసుకోవాలన్నారు. కళాశాలలు, పాఠశాలలు ఐటి కంపెనీల్లో విచ్చలవిడిగా మాదకద్రవ్యాల సరఫరా జరుగుతుందని వాటిని నిరోధించడానికి యువత మేల్కొనాలన్నారు. విద్యార్థులు మాధకద్రవ్యాలను వ్యతిరేకించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించేందుకు ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలని తెలిపారు. లక్ష్యసాధనకై అడుగులు వేయాలని ఎలాంటి అడ్డంకులు ఎదురైనా లెక్క చేయకుండా మాదకద్రవ్యాలు గుట్కా, పొగతాగడం, గంజాయి వంటి వాటికి బానిసలు కాకూడదన్నారు. మత్తుకు బానిసైతే నాడీవ్యవస్థ దెబ్బతింటుదన్నారు. చదువుపై నిర్లక్ష్యం వద్దు. సమాజంలో చదువే పెద్ద సంపదగా క్రమశిక్షణతో మెలిగి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు, ఎక్సైజ్ ఎస్సైలు మల్లికార్జునX, కవిత, ప్రదీప్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్‌సింగ్, వేణు, ప్రభు, సాయికొండలు, నర్సింహులు, శ్రీనివాసులు తదితరులున్నారు.

అంతా గప్‌చుప్..!

● జూరాల అధికారుల్లో ఆందోళన
● నాగర్‌దొడ్డి అక్రమార్కులు ఎవరు.. ?
● డివిజనX లో ఎటుచూసినా దీనిపైనే చర్చ

గద్వాల: జూరాల ముంపు గ్రామం నాగర్‌దొడ్డిలో లేని నిర్మాణాలను ఉన్నట్లు చూపి పరిహారం కాజేసేందుకు ప్రయత్నించిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు రంగం సిద్దం చేస్తున్నట్లు వార్తా కథనాలు వెలుబడటంతో జూరాల ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న పలువురు అధికారుల్లో ఆందోళన నెలకొన్నన్ననననది. బుధవారం ఏడివిజన్‌లో చూసిన ఈవిషయంపై చర్చ జరుగుతోంది. అక్రమార్కులతో చేతులు కలిపి పరిహారంలో వాటా పొందేందుకు చేసిన ప్రయత్నం వెలుగుచూసే అవకాశం ఉండటంతో అంతా గప్‌చుప్‌గా ఉన్నారు. ముంపునకు గురవుతున్న భూపరిధిని మార్చి, భూసేకరణ చేశారని కోట్లలో పరిహారం పొందేందుకు చేస్తున్న ప్రయత్నంపై కొంత మంది ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. సాగునీటి పారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు దీనిపై ఓ కమిటీ వేశారు. కమిటీ నివేదిక ప్రకారం అధికారులపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వ సిద్దపడుతన్నట్లు సదరు అధికారులు రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని దీనిని నుంచి బయట పడేందుకు తెర వెనుక తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. సర్వే చేసిన అధికారులు ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో ఉన్నతస్థానంలో కీలక పదవుల్లో పనిచేస్తున్నారు. మరికొందరు పదోన్నతితో ఉమ్మడి జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టులో పనిచేస్తున్నారని సమాచారం. 2007లో నాగర్‌దొడ్డి ముంపు గ్రామంలోని 96 ఇళ్లకోసం వెలువరించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్, డ్రాఫ్ట్ డీక్లరేషన్‌ల అనంతరం వివాదం చెలరేగింది. గ్రామానికి రూ.19 కోట్ల పరిహారం చెల్లించాల్సి ఉందని భూ సేకరణ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. 2015లో అప్పటి భూసేకరణ అధికారి పరిహారం అందించేందుకు గాను అవార్డు ఎంక్వైరీకన్న ముందు అధికారులు తయారు చేసిన ప్రతిపాదనలను క్రాస్ ఎగ్జామిన్X కోసం పంచాయతీ రాజ్ శాఖకు పంపించారు. ఈ దశలో నాగర్‌దిడ్డి ముంపు పరిహారంలో అక్రమాలు జరిగినట్లు వార్తా కథనాలు వెలుబడటంతో అది కాస్త నిలిచిపోయింది. ఈ దశలో డ్రాఫ్ట్ నోటిఫికేషన్, డ్రాఫ్ట్ డిక్లరేషన్ల కాల పరిమితి ముగిసింది. దీంతో ఆ ప్రపాదనలు, ముంపు పరిహారం అటకెక్కింది. ఇటీవలే మళ్లీ నాగర్ దొడ్డి ముంపు గ్రామానికి సంబందించి 96 ఇళ్ళ కోసం తాజాగా గత ఏడాది నవంబర్ 17న డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేశారు. డ్రాఫ్ట్ డీక్లరేషన్ జారీ కోసం కలెక్టర్‌కు పంపారు. ఇలా ఒకసారి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కాల పరిమితి ముగియడం, మరోసారి జారీచేయడంతో ఈ సమయంలోనే నాగర్‌దొడ్డి అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్దపడుతోందని వార్తాలు వస్తుండటంతో మళ్ళీ ముంపు పరిహారం కథ కంచికేనా అంటూ ముంపు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అయిజలో మార్మోగిన జైశ్రీరామ్ నినాదం

● కదం తొక్కిన చిన్నారి వానర సైన్యం

అయిజ: అయిజలో చిన్నారి వానర సైన్యం కదం తొక్కింది. జై శ్రీరామ్ నినాదాలు మార్మోగాయి. హనుమాన్X వేషధారణతో ర్యాలీగా బయలు దేరిన తీరు అందర్ని ఆకట్టుకుంది. పురాణ వానర సైన్యాన్ని గుర్తు చేశారంటు చెప్పుకుంటున్నారు. అక్షర టాలెంట్ పాఠశాల విద్యార్థులు కొత్తకుండలో పుణ్య నదీమ నీటిని తెచ్చి గరుడ స్థంభాన్ని శుద్ధిచేశారు. బుధవారం గద్వాల రహదారిలోని అభయ వీరాంజనేయస్వామి గరుడ స్తంభ ప్రతిష్ట కార్యక్రమము నిర్వహించారు. అయిజలోని కట్టకింది తిమ్మప్ప సమీపంలో గద్వాల రహదారిలో ఉన్న అభయ వీరాంజనేయస్వామి ఆలయమందు గరుడ స్తంభ ప్రష్ట మహోత్సవ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 1 వ తేదిన ప్రారంభమైన ఈ ఉత్సవాలు 2 వ తేది కూడా కొనసాగాయి. 1 వ తేది మంగళవారం ఉదయం 5 గంటలకు ఏలే వీరెష్ దంపతులు హోమం నిర్వహించారు. గణపతి పూజా, పుణ్యావాచనం, ఋత్విగ్వరణము, కలశస్థాపన, నవగ్రహ, వాస్తు ఆవాహనపూజ, మంగళహరతి తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. 2 వ తేది బుధవారం ప్రభాత పూజ, దీక్షాహోమము, జప దశాంశహవనము, శాంతిహోమం, రక్షాహోమము, ప్రతిష్టాహోమం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు అంగరంగ వైభవంగా గరుడ స్తంభ ప్రతిష్ట కార్యక్రమము నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమాలు కొనసాగించారు. గరుడ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు జరిగే 2 రోజులు ఉత్సవాల్లో పాల్గొటానికి వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన, వసతి కల్పించారు. ఈ మహోత్సవ కార్యక్రమములో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



నీటితో గరుడ స్తంభాన్ని పుణీతం చేస్తున్న చిన్నారి బాలురు

ఆశ్రమ విద్యాలయాల్లో ఉపాధ్యాయులను నియమించాలి

● ఐటీడీఏ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అమ్రాబాద్: వివిధ ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని ఉపాధ్యాయులను నియమించాలని కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మన్ననూర్ ఐటీడీఏ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ కార్యదర్శి రేణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయితే విద్యార్థులకు అన్ని రకాలుగా మేలు చేస్తామని హామీ ఇచ్చి కనీ సం పాఠశాలల్లో ఉపాధ్యాయులను కూడా ని య మించలేని దౌర్భాగ్యం నెలకొందని విమర్శించారు. యూత్ కాంగ్రెస్ తాలుకా అధ్యక్షుడు చత్రునాయక్ మాట్లాడుతూ ఆశ్రమ విద్యాలయాల్లో వసతి గృహాల్లో నెలకొన్న మౌళిక సమస్యలను పరిష్కారం చేసి విద్యార్థులకు అన్ని రకాలుగా మేలు చేయాలని, మెను ప్రకారంగా పౌష్టికాహారం అందించాలని, ఆశ్రమ విద్యాలయాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతి వారు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మం దులు అందించాల్సిన బాధ్యత ఉందని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే శ్రీశైలం-హైదరాబాద్ రహదారి పై పెద్దఎత్తు న ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ కోకన్వీనర్ లింగం, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తిర్పతయ్య, ఎన్ఎస్‌యూఐ నాయకులు సంతోష్, వెంకటయ్య, నాయకులు చెవ్వ బాలస్వామి, పంబలి జగదీష్‌లు మరికొంత మంది పాల్గొని వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని టీడీ జాఫర్‌కు అందజేశారు.

మైనింగ్ మాఫియాలో

టీఆర్ఎస్ నాయకులు

● ఏఐసీసీ కార్యదర్శి ఎమ్మెల్యే చిన్నారెడ్డి

వనపర్తి టౌన్/ పెబ్బేరు రూరల్: మైనింగ్ మాఫియాతో టీఆర్ఎస్ నాయకులు పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నారని, దీనికి అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం సాగిస్తోందని ఏఐసీసీ కార్యదర్శి ఎమ్మెల్యే చిన్నారెడ్డి అన్నారు. బుధవారం తన నివాసంలో కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్ చార్జి బీరం హర్షవర్ధన్‌రెడ్డి, దేవరకద్ర ఇన్‌చార్జి డొకూర్ పవన్‌కుమార్‌తో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ నియోజకవర్గంలోని సిరిసిల్లలో ఇసుక రవాణా వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని గ్రామస్థులు అడ్డుకుంటే అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలకు గురి చేశారని అన్నారు. లోక్‌సభలో ఈ విషయాన్ని ప్రస్తావించి టీఆర్ఎస్ ప్రభుత్వంపై చర్యలకు డిమాండ్ చేస్తానని తెలిపారు. తెలంగాణ కోసం పోరాడిన దళితులపై ఇంత క్రూరంగా హింసిస్తారా అని ఆయన ప్రశ్నించారు. సింగోటం దేవస్థానం పరిధిలోని బొల్లిగట్టుపైన మైనింగ్ పనులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. సింగోటం బొల్లిగట్టు మైనింగ్‌ను అడ్డుకోవడానికి త్వరలో కాంగ్రెస్ అధిష్టాన బృందం రానుందన్నారు. పోలీసులు టీఆర్ఎస్ నాయకులకు తొత్తులుగా మారి సామాన్య ప్రజలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌ప్రసాద్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ జిల్లా నాయకులు తిరుపతయ్య, రాగివేణు, యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, కిరణ్, పాన్‌గల్ పార్టీ ఇన్‌చార్జి వెంకటయ్య, కొత్తకోట ఇన్‌చార్జి ఉమామహేశ్వర్, జగదీశ్వర్, రాజశేఖర్‌గౌడ్, విష్ణు, హరిప్రసాద్, ఎండీ. బాబా పాల్గొన్నారు. పెద్దగుట్ట లైసెన్స్ రద్దు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. బుధవారం శాఖాపూర్ గ్రామ సమీపాన ఉన్న పెద్దగుట్టను పరిశీలించారు. గత సీమాంధ్ర ప్రభుత్వం మైనింగ్ లైసెన్స్ ఇచ్చిందని 2014లో లైసెన్స్ రద్దు అయిపోయిందని తెలంగాణ ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్లకు మేలు చేసే విధంగా లైసెన్స్‌ను రెన్యువల్ చేసిందన్నారు. మైనింగ్ వల్ల గ్రామానికి ఆదాయం వస్తుందని కొందరు పేర్కొనగా అందరు కూర్చొని మాట్లాడుకొని నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే చెప్పారు.

108 వాహనంలో మహిళ ప్రసవం

పెద్దకొత్తపల్లి: బుధవారం ఓ మహిళ కాన్పు కోసం 108 వాహనంలో ఆసుపత్రికి వెళ్తుండగా మార్గ మధ్యలోనే ఆడపిల్లకు జన్మనిచ్చింది. పెద్దకొత్త పల్లి మండలం పెద్దకారుపాముల గ్రామానికి చెందిన గొల్ల మంజుల అనే మహిళ 108 వాహనంలో నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తుండగా మార్గమధ్యలోనే బిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నట్లు 108 వాహనం సిబ్బంది తెలిపారు.

సినిమా సమాచారం

వెంకటేశ్వర: గౌతంనంద
సత్యసాయి : పిదా

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్ కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	5000
కందులు	5050
వరి(1010రకం)	1450
మొక్కజొన్న	1410

'గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి'

కొల్లాపూర్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న గురుకుల పాఠశాలకు సొంత భవనాలను నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివవర్మ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలే కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రచారం ఆర్భాటాలకు మాత్రమే పరిమితమైందన్నారు. విద్యార్థులకు మౌలిక వస తులు కల్పించడం లేదని విమర్శించారు. పెంచిన మెస్ చార్జిల జీవో నేటికీ రాలేదన్నారు. గురుకుల పాఠశాలల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తారాసింగ్, ఎస్ ఎఫ్ఐ మండల కార్యదర్శి భాస్కర్, మండల అధ్యక్షుడు శేఖర్, నాయ కులు మోహన్ , సాయిప్రసాద్, శ్రీను తదితరులు ఉన్నారు.

చర్లపల్లి రాజుకు నాయకుల సంతాపం

కోడేరు: మండల కేంద్రానికి చెందిన చర్లపల్లి రాజు మంగళవారం గుండెనొప్పితో మృతి చెందాడు. బుధవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి బీరం హర్షవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి రాజు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భం గా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల హెచ్ ఎంగా విధులు నిర్వహి స్తున్న రాజు అందరితో కలిసిమెలిసి ఉండేవాడని ఆయన మరణం చాలా బాధకరమన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

కోడేరు: పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఎదుల రిజర్వాయర్ కింద ముంపునకు గురవుతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించిన తర్వాతే పనులు మొదలు పెట్టాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రిజర్వాయర్ కింద తీగలపల్లి, జావాయిపల్లి గ్రామంలో దాదాపు వెయ్యి ఎకరాలకు పైగా ముంపునకు గురవుతుందని అన్నారు. అందులో కొంత మంది రైతులకు మాత్రమే నష్టపరిహారం ఇచ్చి మిగితా రైతులకు పరిహారం ఇవ్వడం లేదన్నారు. వెంటనే మిగితా రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఎమ్మార్పీఎస్ అంతిమ లక్ష్యం వర్గీకరణ

పెంట్లవెల్లి: ఎమ్మార్పీఎస్ అంతిమ లక్ష్యం ఎస్సీ వర్గీకరణనే అని ఎంఎస్ఎఫ్ నాయకులు సురిగిరి శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా నిర్వహించిన రిలే దీక్షలు 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ప్రస్తుత సమావేశాలల్లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ నాయకులు రాములు, బత్తిని పరశురామ్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్య క్షుడు రామకృష్ణ అన్నారు.పెద్దకొత్తపల్లి బస్టాండ్ చౌరస్తాలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని. మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ విషయం లో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య పాల్గొన్నారు.

శిశువుకు తల్లి పాలతోనే ఆరోగ్యం

పెద్దకొత్తపల్లి: తల్లి పాలతోనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని అంగన్ వాడీ టీచర్ సులోచన అన్నారు. మండల పరిధిలోని దేవాలతిర్మా లపూర్ గ్రామంలో అంగన్ వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా బాలింతలకు అవగాహన కల్పించారు. బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తు న్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ ఎం నిర్మల, అంగన్ వాడీ ఆయా లక్ష్మమ్మ, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

ముక్కిడిగుండం(కొల్లాపూర్ రూరల్): మండల పరిధిలోని ముక్కిడి గుండం గ్రామంలో మంగళవారం రాత్రి అధికారులు బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. సీడీపీవో వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకా రం ముక్కిడిగుండం గ్రామానికి చెందిన బీరయ్య కూతురు అనూష అనే బాలికకు వివాహం జరిపిస్తున్నారనే సమాచారంతో గ్రామానికి వెళ్లి అనూష తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. బుధవారం ఉదయం తహసీల్దార్ సరస్వతి ఎదుట హాజరుపరిచి స్టేట్ హోంకు తరలించినట్లు అమె తెలిపారు.

గోప్లాపూర్ గ్రామంలో హరితహారం

పెంట్లవెల్లి: మండల పరిధిలోని గోప్లాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలే మానవుని జీవన ఆధారం అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు నాటిన మొక్కలను రక్షించుకునేందకు శ్రద్ధ తీసుకోని వాటిని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు సీతారాముడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

సిద్దేశ్వరం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు
- ప్రజా పంపిణీ వ్యవస్థను రద్దు చేసేందుకే సిలిండర్‌పై సబ్సిడీ ఎత్తివేత
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం


మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి పర్వతాలు

కొల్లాపూర్ రూరల్: సోమశిల సిద్దేశ్వరం బ్రిడ్జి నిర్మాణంలో ఎందుకు కాలయాపన జరుగుతుందని సీపీ ఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. బుధవారం కొల్లాపూర్ పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావే శంలో ఆయన మాట్లాడారు. సోమశిల సిద్దేశ్వరం బ్రిడ్జి నిర్మాణం జరిగితే కొల్లాపూర్‌తో పాటు నాగర్‌కర్నూల్ జిల్లా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇరు ప్రాంతాలకు చెందిన ప్రజలు నిత్యం పుట్టిపైన రాకపోకలు కొనసాగి స్తున్నారు. కర్నూల్ జిల్లాకు చెందిన వారు గతంలో సిం గోటం జాతరకు వస్తూ 61 మంది పుట్టి మునిగి చనిపో యారు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయినా పాలకులు స్పందించడం లేదని అన్నారు. నిర్మాణం కోసం నిధులు కేటాయించినా ఇంత వరకు పనులు ఎందుకు చేపట్టడం లేదో సమాధానం చెప్పాల న్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణం మొదలు పెట్టి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను నేరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ నుంచి తప్పుకునేందుకే సిలిండర్లపై సబ్సిడీ ఎత్తి వేస్తోందని ఆయన అన్నారు. బీజేపీ వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిలిండర్లను పెట్టుకోని ధర్నా చేశారు అని వారు గుర్తు చేశారు. ఇప్పుడు అదే బీజేపీ నేడు సిలిండ ర్లపై ఉన్న సబ్సిడీని ఎత్తివేసేందుకు కుట్ర పన్ను తుందని విమర్శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేసేందుకు కుట్ర జరిగితే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కొల్లాపూర్ సీపీఎం మండల కార్యదర్శి డి.ఈశ్వర్, పెంట్లవెల్లి మండల కార్య దర్శి కురుమయ్య, నాయకులు బాలపీరు, అశోకేలు ఉన్నారు.

విద్యుత్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

- 327 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్‌మోహన్
- రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సమ్మెకు దిగిన ఎస్‌పీయం కార్మికులు



రెగ్యులరైజ్ చేయాలని నినదిస్తున్న కార్మికులు

కొల్లాపూర్ రూరల్: విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ బుధవారం కొల్లాపూర్ సబ్‌స్టేషన్ ఆవరణలో ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్ కార్మికులు సమ్మెకు దిగారు. ఈ సమ్మెకు 327 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్‌మో హన్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ట్రాన్స్‌ఫార్మర్ల రి పేర్ కార్మికులు, మీటర్ రీడర్స్ కార్మికులు, క్యాష్ రెవె న్యూ కార్మికులు 4వేలకు మించి లేరు అని వీరికి ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి రెగ్యులర్ చేయాలని ఆయన కోరారు. తెలంగాణ వచ్చింది తాము కూడా రెగ్యులర్ అవుతామనే ఆనందంలో కార్మికులు ఉన్నారు. కానీ ప్రభుత్వం వీరిని రెగ్యులర్ చేయకపోవడం మూలంగా వీరి కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే వీరిని రెగ్యులర్ చేయా లని కోరారు. వీరు చేస్తున్న న్యాయమైన పోరాటంకు 327 యూనియన్ ఎప్పుడు మద్దతుగా నిలుస్తోంద న్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, మహేష్, పాషా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

'మైనింగ్ పనులు నిలిపివేయాలి'


సమావేశంలో మాట్లాడుతున్న పగిడాల శ్రీనివాస్

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని బొల్లిగట్టు సమీ పంలో చేపట్టిన మైనింగ్ పనులను ఆపాలని టీడీపీ మండల అధ్యక్షుడు పగిడాల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం పెద్దకొత్తపల్లి మాజీ సర్పంచ్ జక్కు ల నరసింహ్మ తండ్రి ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని పరా మర్శించా డు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ మానిం గ్ పనులు చేపట్టడం మూలంగా రైతుల పోలాలకు తీవ్ర నష్టం వాటిలితోందన్నారు. పక్కనే వున్న శ్రీవారి సముద్రంలో నీరు కలుషితమై చేపలు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో అవినీతి అక్రమాలకు పాల్పతున్నారు అని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు భారత్ కుమార్ గౌడ్, ఎల్లయ్య, చంద్రబోస్ రెడ్డి, వెంకటస్వామి, బాలస్వామి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

చెన్నపురావుపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- సర్పంచ్ వెంకటస్వామి



పెద్దకొత్తపల్లి: మండ ల పరిధిలోని చెన్న పురావుపల్లి గ్రా మాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దు తానని గ్రామ సర్పంచ్ వెంకటస్వామి అన్నా రు. బుధవారం ఆంధ్ర జ్యోతికి ఇచ్చిన ఇంట ర్వ్యూలో ఆయన పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు..?

గ్రామంలో మంచి నీటి సమస్య లేకుండా పదిబోర్లను వేయించాను. సీసీ రోడ్ల నిర్మాణం, స్వచ్ఛభారత్ ద్వారా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, ఇంకుడు గుంతల నిర్మా ణంను ప్రారంభించాం. ప్రజలు రోగాల బారిన పడకుండా ఎప్పటికి అప్పుడు పారిశుధ్య పనులు చేస్తున్నాం.

ఇంటి పన్నులు వసూలు చేశారా..?

2017 సంవత్సరానికి 90 శాతం ఇంటి పనులు వసూలు చేశాం. ఒక లక్ష 50వేల రూపాయలు వసూలు చేశాం. ఆ నిధులను గ్రామ పంచాయతీ శాఖలో జమా చేశాం.

గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశారా..?

గ్రామంలో 75 శాతం మరుగుదొడ్ల నిర్మా ణం చేపట్టారు. మరుగుదొడ్లు నిర్మించుకు న్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా బిల్లులు చెల్లించాం. నిర్మాణంలో ఉన్న వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం.

గ్రామంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారా..?

గ్రామంలోని అన్ని కాలనీలో స్తంభాలకు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశాం. రాత్రి వేళలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం.

● భూముల జమాబందీ ● సమస్యలకు పరిష్కారానికి సన్నద్ధం
● రైతు సమగ్ర సర్వేలో తేలిన భూవివరాల వ్యత్యాసం
● సరికొత్తగా భూముల రికార్డులు ● మూడు నెలల్లో కొత్త పాసుపుస్తకాలు



భూవివాదాలకు చెక్

గద్వాల : గ్రామాల్లో భూ వివాదాలను చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. భూముల సరిహద్దులతో మొదలవుతున్న పంచాయితీ కోర్టు మెట్లెక్కేవరకు కొనసాగుతుంది. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో అధికశాతం భూ సంబంధ వివాదాల పైనే అనేక ఫిర్యాదులు వస్తాయి. దీనికంతటికీ కారణం రెవెన్యూ కార్యాలయాల్లో భూముల రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడమేనని ఆరోపణలున్నాయి. ఇవన్నీ భూ వివాదాలకు ఆజ్యం పోస్తున్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న భూ సంబంధ రికార్డులకు కూడా కాలం చెల్లింది. భూముల రికార్డులు సరిచేసి రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. నిజాం హయంలో నిర్వహించిన భూముల జమాబందీని తాజాగా తెరపైకి తీసుకొచ్చింది. గ్రామ స్థాయిలో జమాబందీ నిర్వహించి భూములను గుర్తించి వాటికి పక్కాగా రికార్డులు తయారు చేసేందుకు అవసరమైన కార్యాచరణను రూపొందించుకోవాలని అన్ని జిల్లాల రెవెన్యూ అధికార యంత్రాంగాన్ని సీఎం ఆదేశించారు. ఇందుకు అవసరమైన సిబ్బందిని తాత్కాలికంగా నియమించి వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

గ్రామాల వారీగా లెక్కలు

రెవెన్యూ వర్గాల ద్వారా అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం గ్రామాల వారీగా భూసంబంధ వివరాలను సేకరించనున్నారు. తొలుత గ్రామంలో ఉన్న భూమి ఎంత అని నిర్ధారణకు వచ్చాక ఇందులో ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న భూమి ఎంత? ఈ భూములకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు, తేడాలున్నాయా ? అని పరిశీలిస్తారు. పహణీలు, ఆర్వోఆర్, 1బీ రికార్డులు, సబ్ డివిజన్ మ్యాప్‌లు చూసి అవసరమైన వాటిని ఆధునీకరిస్తారు. రెవెన్యూ సిబ్బందితో పాటు తాత్కాలికంగా నియమించే సిబ్బందితో ఈ పనులను చేయిస్తారు. వీరి ఆధ్వర్యంలో గ్రామంలోని భూములకు సంబంధించిన అన్ని వివరాలు పూర్తిగా ఆధునీకరిస్తారు.

వివాదాలకు తెర

గ్రామాల్లో భూ సంబంధ రికార్డులు సరిచేయగానే ఆయా గ్రామాలకు సంబంధించిన ముసాయిదాను ప్రకటిస్తారు. వీటిపైన అభ్యంతరాలు స్వీకరిస్తారు. రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖలను అనుసంధానం చేస్తారు. భూములపై అభ్యంతరాలు వస్తే వాటిని పరిష్కరించి తదుపరి అవసరమైన సవరణలు చేసి తుది నోటిఫికేషన్ విడుదల చేస్తారు. వీటికి అనుగుణంగా ఆయా గ్రామాలకు చెందిన సర్వే నంబర్లు, సబ్ డివిజన్లకు హద్దులు నిర్ణయిస్తారు.

కొత్త పాసుపుస్తకాలు

గ్రామాల్లో చేపట్టనున్న రైతు జమాబందీ పూర్తి కాగానే రైతులకు కొత్త పాసుపుస్తకాలు అందజేస్తారు. కొత్త పాస పుస్తకాలతో రైతులకు భూ యాజమాన్య హక్కులతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తారు. అందులో పహణీ, టిప్పన్, 1బీ రికార్డులను అందజేసేందుకు గల అవకాశాలను పరిశీలిస్తున్నారని రెవెన్యూ వర్గాలు అంటున్నాయి.

సవరణలు ఇలాగా...

భూములకు సంబంధించి సవరణలను పక్కాగా నమోదు చేస్తారు. చాలా గ్రామాల్లో భూమి విస్తీర్ణం, పట్టాదారుల మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోందని రెవెన్యూవర్గాలు ఎప్పటి నుంచో అంటున్నాయి. ఈవిషయం తాజాగా వ్యవసాయ శాఖ చేపట్టిన రైతు సమగ్ర సర్వే ఆధారంగా మరో సారి వెలుగుచూసింది. మృతుల పేరిట పట్టాలు. ఒకే సర్వే నంబర్‌తో ముగ్గురు, నలుగురికి పట్టాలున్నాయి. సర్వే నంబర్లు, రైతుల సంఖ్యల్లో తేడాలతో లెక్కలు పక్కాగా తేలడం లేదు. గ్రామాలవారీగా చనిపోయిన పట్టాదారుల వివరాలు, పెండింగ్ మ్యుటేషన్ ఆన్‌లైన్ పహణీల్లో పేర్లు నమోదు కాని వివరాలు సేకరిస్తారు. పట్టాదారు పాసు పుస్తకాలున్నా క్షేత్రస్థాయిలో భూమిలేని వారి, ప్రభుత్వ భూముల వివరాలు, అటవీభూముల అన్నింటిని పక్కాగా సేకరిస్తారు. భూములకు సంబంధించి నక్షాలు పురాతనమైనవి కావడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. భూమి హద్దులకు, నక్షాలకు సంబంధం లేకుండా పోవడంతో రైతుల మధ్య వివాదాలు తలెత్తున్నాయి. హద్దులను, నక్షాలను కూడా ఆధునీకరిస్తారు. రికార్డులు సవరించడంతో భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఉండేందుకు గాను ప్రభుత్వం రైతు జమాబందీని పకడ్బందీగా నిర్వహించాలని సంకల్పించింది.





బిలాస్‌రైక స్పాంజ్ ఐరన్ పరిశ్రమ

మళ్లీ రగులుకున్న కాలుష్య కుంపటి

● నిబంధనలకు విరుద్ధంగా ఉన్నదని మేలో మూయించిన పీసీబీ
● బిలాస్‌రైక స్పాంజ్ ఐరన్ పరిశ్రమ నిర్వహణకు జూలై 4న ఉత్తర్వులు
● తిరిగి అనుమతులు..!
● రాత్రిపూట రహస్యంగా నడుపుతున్న నిర్వాహకులు
● ఇదేం ఘోరమని ఆవేదన చెందుతున్న రంగారెడ్డిగూడ వాసులు

మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి: మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ సమీపంలోని గుండ్లపోట్లపల్లి శివారులో గల బిలాస్‌రైక స్పాంజ్ ఐరన్ పరిశ్రమను తిరిగి ప్రారంభించారు. దాంతో ఆ పరిశ్రమ నుంచి వెలువడే కాలుష్యం వల్ల వ్యాధుల బారిన పడిన ఆయా గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఈ పరిశ్రమ ప్రమాణాలకు మించి కాలుష్యాన్ని వెదజల్లుతోందని,దీని వల్ల రంగారెడ్డిగూడ, గుండ్లపోట్లపల్లి, కేతి రెడ్డిపల్లి, రాజాపూర్ గ్రామాల్లో కాలుష్యం బారినపడి ప్రాణాంతక వ్యాధులతో బాధపడాల్సి వస్తుందని ప్రజలు గతంలో ఉద్యమించారు. చర్మవ్యాధులతో ఇబ్బంది పడుతున్నామని, మహిళలకు గర్భాలు నిలవడం లేదని, నీరంతా కాలుషితం అయ్యిందని, ఇళ్లపైన పొగ చూరుతోందని, పత్రహరితం చనిపోయి మొక్కల్లో ఎదుగుదల లోపించిందని నిరసనలు చేపట్టారు. హైద్రాబాద్‌లోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయాన్ని కూడా ముట్టడించారు. ఈ నేపథ్యంలో ప్రజల ఆవేదనను గ్రహించిన కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఈ పరిశ్రమను మూసేయాలని మే ఆరో తేదీన ఉత్తర్వులిచ్చింది. ఈ ఉత్తర్వుల ఆదేశానుసారంగా రెండు నెలల పాటు పరిశ్రమ మూతపడింది.

జూలై 4న తిరిగి అనుమతులు

పరిశ్రమ మూతపడిందని, కాలుష్యం పీడ విరగడయ్యిందని స్థానికులు ఊపిరిపీల్చుకునేలోగానే తిరిగి నడుపుకునేందుకు అనుమతులిచ్చారు. పరిశ్రమ నుంచి కాలుష్యం నివారణకు ఏం హామీ పొందారో, పరిశ్రమ యాజమాన్యం వాదనతో ఎలా ఏకీభవించారో గానీ మళ్లీ నిర్వహించుకునేందుకు అనుమతిస్తూ కాలుష్య నియంత్రణ మండలి జూలై 4న ఉత్తర్వులు ఇచ్చింది.

జనావాసాలకు కిలోమీటర్ దూరంలో ఉండాలనే నిబంధన

కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీశాఖ నిబంధనల ప్రకారం ఎక్కువ కాలుష్యం వెదజల్లే స్పాంజ్ ఐరన్ పరిశ్రమలు జనావాసాలకు ఎట్టిపరిస్థితుల్లో కిలోమీటర్ దూరంలోనే ఏర్పాటు చేయాల్సి ఉంది. 2008లో ఈ నిబంధనలు వచ్చాయి. అంతకు ముందున్న పరిశ్రమలను కూడా నిర్ణీత గడువులోగా ఈనిబంధనలకు అనుగుణంగా జనావాసాలకు సమీపంలో ఉంటే తరలించాల్సి ఉంది. అయితే బిలాస్‌రైక స్పాంజ్ ఐరన్ పరిశ్రమ విషయంలో ఈ నిబంధనలు అమలు కావడం లేదు. తాము ఉద్యమించినప్పుడు పరిశ్రమ జనావాసానికి సమీపంలో ఉందని, మూసేయాలని చెప్పిన కాలుష్య నియంత్రణ మండలి తిరిగి ఎలా అనుమతి ఇచ్చిందో సమాధానం చెప్పాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

విపరీతమైన కాలుష్యం

పరిశ్రమ విపరీతమైన కాలుష్యాన్ని వెదజల్లుతుంది. బొగ్గు, ఐరన్ ఓర్‌ని ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకొని ఈ పరిశ్రమలో వాటిని అధిక ఉష్ణోగ్రత మండించి ముడి ఇనుముగా మారుస్తారు. ఈ క్రమంలో పరిశ్రమ నుంచి వెలువడే విపరీతమైన పొగతో పరిసరాలు కలుషితమవుతున్నాయి. చుట్టుపక్కల సుమారు మూడు కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలు, ఆవాసాలు పొగబారిన పడుతున్నాయి. పరిశ్రమ నడిచే సమయంలో రాత్రివేళ ఇళ్ల బయట నిద్రిస్తే ముక్కుల్లో పొగ నల్లగా పేరుకుంటుందని ఆయా గ్రామల ప్రజలు వాపోతున్నారు. బావుల్లో, తొట్టెల్లోని నీటిపైన పొగకమ్ముకొని తెట్టెలుగా ఉంటుందని చెబుతున్నారు. ఈ పరిశ్రమ నుంచి వెలువడే పొగ ప్రభావంతో మొక్కల్లో పత్రహరితం చనిపోయి, ఎదుగుదల ఉండడం లేదని, పంటలు కూడా పండని స్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు.

వ్యాధులతో జనం అవస్థలు

పరిశ్రమ పునఃప్రారంభంతో రోగాల బారిన పడాల్సి వస్తుందనే భయం వెంటాడుతోందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఫ్యాక్టరీ నిర్వహించిన సమయంలో కాలుష్యంతో రకరకాల వ్యాధులతో అవస్థలు ఎదుర్కొన్నామని రంగారెడ్డిగూడ గ్రామస్థులు అంటున్నారు. ప్రధానంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు కాలుష్యంతో వ్యాధుల బారిన పడుతున్నారు. స్త్రీలకు గర్భం నిలవకపోవడం, పుట్టే పిల్లల్లో మానసిక ఎదుగుదల లేకపోవడం, శారీరక వైకల్యం కలగడం వంటి సమస్యలు తలెత్తాయి. చిన్న వయసులోనే కీళ్లనొప్పులు, కళ్ల జబ్బులు వస్తున్నాయని గ్రామస్థులు తెలిపారు. వీటితో పాటు శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని, ఈ గ్రామాల మహిళలు రక్తహీనత సమస్యను ఎదుర్కొంటున్నారని, వీటన్నింటికీ పరిశ్రమ వెదజల్లే కాలుష్యమే కారణమని డాక్టర్లు చెబుతున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. మళ్లీ పరిశ్రమ మొదలైతే ఈ బాధలు తప్పవని, దీన్ని ఎలాగైనా మూసేయించాలని, ప్రభుత్వం కఠినంగా వ్యహరించాలని కోరుతున్నారు.

ప్రభుత్వం మాయమాటలు చెబుతోంది



బిలాస్‌రైక స్పాంజ్ ఐరన్ పరిశ్రమ నిర్వహణకు ఏ కారణంతో మళ్లీ అనుమతులిచ్చారో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సమాధానం చెప్పాలి. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం జనావాసానికి కనీసం కిలోమీటర్ దూరంలో ఈ పరిశ్రమ ఉండాల్సి ఉండగా, ఇక్కడ కేవలం 200 మీటర్ల దూరంలోనే ఉంది. ఈ నిబంధనలు రూపొందించే సమయానికి ఏర్పాటైన పరిశ్రమలను సైతం తొలగించాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఉన్న స్పష్టమైన నిబంధనలను ఉల్లంఘిస్తున్నా కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు కనిపించడం లేదు. కాలుష్య పరిశ్రమలను ఎట్టి పరిస్థితుల్లో సహించేదిలేదని ప్రభుత్వ పెద్దలు ఒకవైపు ఘనంగా చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అమలు చేయడం లేదు. ప్రజల్లో వ్యతిరేకత వచ్చినప్పుడు హడావుడి చేయడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదు. పరిశ్రమను మూసేయించే విషయంలో మేం ఎంతవరకైనా పోరాడుతాం. రాత్రివేళలో పరిశ్రమను నిర్వహిస్తూ కాలుష్యం వెదజల్లుతున్నారు.

-జె.అనిరుధ్ రెడ్డి, రంగారెడ్డిగూడ, రాజాపూర్ మండలం

రాత్రిపూట పొగ వదులుతున్నారు



బిలాస్‌రైక స్పాంజ్ ఐరన్ కంపెనీని తొలగించాలని మా గ్రామస్థులం చేసిన ఉద్యమంతో మే నెలలో బంద్ పెట్టారు. పీడవిరగడయ్యిందని సంతోషపడ్డాం. కానీ తిరిగి నాలుగు రోజుల నుంచి రాత్రి సమయంలో కంపెనీని నడుపుతున్నారు. పొగను కూడా రాత్రే వదులుతున్నారు. దీంతో మాకు చాలా ఇబ్బంది కలుగుతోంది. ఈపరిశ్రమను ఇక్కడి నుంచి తరలిస్తే తప్ప మా గ్రామస్థులకు ఉపశమనం ఉండదు. దీన్ని తొలగించేంతవరకు మేం పోరాడుతాం.

-ప్రేమ్‌కుమార్, రంగారెడ్డిగూడ, రాజాపూర్‌మండలం

ట్రాఫిక్ ఉల్లంఘనలకు చెక్

● ట్రాఫిక్ రూల్స్ ఎన్నిసార్లు ఉల్లంఘిస్తే అన్ని పాయింట్లు
● డ్రంకెన్ డ్రైవ్, చైన్ స్నాచింగ్, ప్రమాద మరణాలకు ఐదేసి పాయింట్లు
● 12 పాయింట్లు దాటితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు
● త్వరలోనే జిల్లా కేంద్రాల్లో అమలు



మహబూబ్‌నగర్: రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఆశించిన ఫలితాలు రాకపోవడంతో రవాణశాఖ మరో కొత్త విధానానికి తెరతీసింది. ఈనెల 1 నుంచి గ్రేటర్ హైదరాబాద్‌లో ఈ విధానం అమలులోకి రాగా త్వరలోనే జిల్లాకేంద్రాల్లో అమలు చేస్తామని రవాణాశాఖమంత్రి మహేందర్‌రెడ్డి ప్రకటించడంతో ఇక త్వరలోనే జిల్లాకేంద్రంలో పాయింట్ల విధానం అములులోకి రానుంది. రహదారి నిబంధనలు ఉల్లంఘించేవారికి తీవ్రతను బట్టి పాయింట్లు కేటాయిస్తారు. ఇదివరకు జరిమానా మొత్తాన్ని పెంచగా అది అంతగా ప్రభావం చేయించలేదన్న కారణంతో ఇప్పుడు జరిమానాతో పాటు పాయింట్లు వేస్తారు. ఇలా 12 పాయింట్లు పడితే సదరు వాహనదారుడి డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేస్తారు. నిరక్ష్యరాస్యత తక్కువగా ఉన్న పాలమూరు వంటి జిల్లాలో రహదారి భద్రతా నియమాలు పాటించే వారిసంఖ్య తక్కువగానే ఉన్నది. ఉమ్మడి జిల్లాలో 2.20 లక్షల ద్విచక్రవాహనాలు, 13 వేల కార్లు, మ్యాక్సిక్యాబ్‌లుండగా, 3 వేల వరకు గూడ్స్ వాహనాలున్నాయి. ఇందులో డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోనివారు చాలామందే ఉన్నారు. పాయింట్ల విధానం అమలుచేస్తే వాహనదారులు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయకపోతే లైసెన్స్‌ను పోగొట్టుకున్నవారవుతారు.

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

రహదారి నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వాహనాలు నడపడం వల్లనే పెద్దఎత్తున రోడ్డు ప్రమాదాల చోటు చేసుకుంటున్నాయన్న విషయం తెలిసిందే. హెల్మెట్ వాడకపోవడం, సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం, మితిమీరిన వేగం, ఓవర్‌లోడ్, మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఏటా వెయ్యిమంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతుండగా, మూడువేల మంది క్షతగాత్రులుగా మారుతున్నారు. ప్రమాదాల నివారణే లక్ష్యంగా పాయింట్ల విధానం తెరపైకి వచ్చింది.

ఉల్లంఘనలకు పాయింట్లు ఇలా

☛ ప్రజారవాణా వాహనాలు తాగి నడిపి పట్టుబడితే - 5 ☛ దోపిడీలు, చైన్ స్నాచింగ్‌లకు వాహనాలు ఉపయోగిస్తే - 5 ☛ రోడ్డు ప్రమాదాలు బాదితులు చనిపోతే - 5 ☛ మద్యం సేవించి కార్లు, భారీ వాహనాలు నడిపితే - 4 ☛ డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే(ద్విచక్రవాహనాలు) - 3 ☛ వేగం మితిమీరితే - 3 ☛ రేసింగ్, మితిమీరిన వేగం - 3 ☛ నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికులను తరలిస్తే - 2 ☛ రాంగ్‌రూట్ డ్రైవింగ్ - 2 ☛ రోడ్డు నిబంధనలు పాటించకుండా శబ్ద, వాయు కాలుష్యాలు చేస్తే - 2 ☛ ధృవపత్రాలు లేకుండా వాహనాలు నడిపితే - 2 ☛ రోడ్డు ప్రమాదంలో బాధితులకు గాయాలైతే - 2 ☛ ఆటోలో డ్రైవర్ పక్కన మరొకరు కూర్చుంటే - 1 ☛ హెల్మెట్, సీట్‌బెల్ట్ లేకుండా నడిపితే - 1

● సమగ్ర వివరాలు సేకరించేందుకు కసరత్తు
● ఆగస్టు 10లోగా పూర్తిచేయాలని సీసీఎల్ఏ ఆదేశాలు
● చనిపోయిన వారి పేర్లపై ఉన్న భూముల గుర్తింపు
● ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు ఉపకరం
● పెండింగ్‌లో ఉన్న భూ దరఖాస్తుల పరిశీలన
● పట్టాపుస్తకాలు/టైటిల్‌డీడ్ ఇచ్చేందుకు మార్గం సుగమం
● జిల్లాలో 5.38 లక్షల ఎకరాల విస్తీర్ణంలో భూములు

భూరికార్డుల నవీకరణ



(ఆంధ్రజ్యోతి, వనపర్తి): రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉన్న రెవెన్యూ రికార్డుల పరిశీలన, ప్రక్షాళనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ పేరిట సమగ్ర కుటుంబ సర్వే తరహాలో భూముల వివరాలను సేకరించనుంది. ఆగస్టు 10 నాటికి ప్రక్షాళన పూర్తి చేయాలని సీసీఎల్ఏ కృతనిశ్చయంతో ఉంది. అవసరమైన చోట కలెక్టర్ల పర్యవేక్షణలో లేదా ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం పూర్తి చేయనున్నారు. రైతుల కోసం ఏ పథకం ప్రవేశపెట్టినా భూతగాదాలు, రికార్డుల్లో తప్పులతో లబ్ధిదారులను గుర్తించడం కష్టంగా మారింది. ఇటీవల రైతు సమగ్ర సర్వేలో కూడా అధికారులకు ఈ ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది నుంచి ప్రవేశపెట్టే రైతుల పెట్టుబడి పథకానికి ఆటంకం కలగకుండా భూపరిపాలన విభాగం రెవెన్యూ రికార్డులను నవీకరించాలని, అన్నింటినీ కంప్యూటరీకరించి అందుబాటులోకి తేవాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు.

సంస్థానం భూముల్లోనే అధిక సమస్య...

వనపర్తిలో ఎక్కువశాతం సంస్థానాధీశులు రాజారామేశ్వరావు కుటుంబానికే భూములు ఉండేవి. ఇందులో చాలావరకు భూమి ప్రభుత్వ అవసరాల మేరకు ఇవ్వగా, కొంత భూమిని భూదానోద్యమంలో దానం చేశారు. వనపర్తి చుట్టుపక్కల ఉన్న భూములను సాదాబైనామాల ద్వారా రైతులకు విక్రయించారు. ఇందుకు సంబంధించి ఎన్ఓసీలు ఉన్నా భూ లొసుగులు తెలిసిన అక్రమార్కుల పేద రైతులకు అన్యాయం చేస్తున్నారు. అలాగే భూదాన ఉద్యమంలో ఇచ్చిన భూమినికి కూడా కబ్జా చేసుకుని విక్రయిస్తున్నారు. పాత రికార్డులు లోసుగల కారణంగానే కబ్జారాయుళ్ల చెలరేగుతున్నారని ప్రభుత్వం గుర్తించింది. ఇందులో భాగంగా జిల్లాలోని 1,37,327మంది రైతులకు చెందిన 5.38లక్షల ఎకరాల భూవివరాలు నమోదు చేయడంతోపాటు అందులోని సాగుభూమి, సాగుయోగ్యం కానీ భూమి, సాగుకు యోగ్యమైనా ప్రతీ ఏటా సాగుకు నోచుకోని భూముల వివరాలు సేకరించనున్నారు. దీనివల్ల భవిష్యత్‌లో రైతుల కోసం ప్రవేశపెట్టే పథకాలు పక్కాగా అమలవుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

12 శాతం వివరాల నమోదు పెండింగ్‌లోనే...

వచ్చే ఏడాది ఖరీఫ్ నుంచి రైతులకు ఎకరాకు రూ. 8 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించగా భూ రికార్డుల్లో సమస్యలు సర్వేకు ఆటంకంగా మారాయి. రైతు సమగ్ర సర్వేలో 12శాతం వరకు వివరాల నమోదు పెండింగ్‌లోనే ఉంది. కోర్టు కేసులు, విరాసత్ పెండింగ్ దరఖాస్తులు, మ్యూటేషన్‌లో జరుగుతున్న జాప్యం కారణంగా సర్వేలో ఇబ్బందులు తలెత్తాయి. ఇదిలాఉంటే నిజాం కాలం నుంచి వస్తున్న భూ రికార్డులనే అధికారులు ఇంకా వినియోగిస్తుండడంతో క్షేత్రస్థాయిలో భూ యజమానులు, కౌలుదారులు, కాస్తుకు ఉన్న వారు, పట్టాదారులు మధ్య విబేధాలు తలెత్తుతున్నాయి. ఆర్థిక, అంగం బలం ఉన్నవారు బెదిరించి, లంచాలు ఇవ్వజూపి భూమిని స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ భూముల నవీకరణ మేలు చేకూర్చనుంది.

ఇక రూ. 160కే పాస్‌బుక్/ టైటిల్ డీడ్...

భవిష్యత్‌లో రైతుల కోసం అమలు చేయబోయే పథకాల్లో ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం రైతులందరికీ కొత్త పాసుపుస్తకాలు/ టైటిల్‌డీడ్‌లు ఇవ్వనుంది. ఇందుకు రూ. 160 ధరగా నిర్ణయించింది. రైతు భూమికి సంబంధించి సమగ్ర వివరాలు అందులో పొందుపర్చేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందుకోసం ఇన్నిరోజులుగా పాస్‌పుస్తకాలు/టైటిల్‌డీడ్‌లు ఇవ్వడాన్ని అధికారులు నిలిపివేశారు. ఇందులో గతంలో మాదిరిగా కాకుండా రైతు భూమికి సంబంధించిన మ్యాపు, సరిహద్దులతో సహా నాలుగు దిక్కులా రైతులు ఎవరెవరున్న వివరాలను పాస్‌పుస్తకంలో పొందుపర్చనున్నారు. భూమి కొలతలు పక్కాగా ఉండేలా ఈటీఎస్ యంత్రాన్ని వాడనున్నారు. 13 డిజిట్లతో కొత్త ఖాతా నెంబర్ ఇవ్వనున్నారు. అలాగే ఖాతాను ఆధార్‌తో అనుసంధానం చేస్తూ భవిష్యత్‌లో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోనున్నారు. రైతుతోపాటు కుటుంబ వివరాలు పాస్‌బుక్‌లో పొందుపర్చి, ఈ పట్టాదార్ పుస్తకంతో రైతు బ్యాంకులో రుణం తీసుకుంటే, ఏ బ్యాంకు నుంచి ఎంత రుణం తీసుకున్నారో వివరించనున్నారు.

నవీకరణ చేస్తారిలా..

➡ సేత్వార్, ఖాస్రా, చెస్సలా ప్రస్తుత పహణీల్లో ఉన్న భూమిలో సరిపోలని సర్వేనెంబర్ల గుర్తింపు, డబుల్ ఎంట్రీలు, క్రయవిక్రయ లావాదేవీలు, క్లరికల్ తప్పుల సవరణ. ఆపై వెబ్‌ల్యాండ్‌లో నమోదు. ఒకవేళ సవరణ వీలుకాకపోతే కారణాల గుర్తింపు.

➡ మీ సేవా కేంద్రాలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ద్వారా జరిగే మ్యూటేషన్ పరిశీలన. పెండింగ్ మ్యూటేషన్లకు గల కారణాల నమోదు.

➡ ప్రభుత్వ భూ సేకరణ కింద పరిహారం చెల్లించాక రెవెన్యూ రికార్డుల్లో సంబంధిత రైతులు లేదా పట్టాదారుల వివరాల సవరణ ప్రక్రియ పూర్తిగా జరిగిందా లేదా అనే విషయాల పరిశీలన.

➡ ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వమే భూ కొనుగోలు చేసి ఇచ్చాక రికార్డుల సవరణ జరిగిందా లేదా అని తనిఖీ

➡ వివాదాల్లోని ఇనాం భూములకు, పరిష్కారం లభించిందా లేదా అని పరిశీలన. ఒకవేళ లేకుంటే అందుకు గల కారణాల నమోదు.

➡ ఆంధ్రప్రదేశ్ భూ నియంత్రణ చట్టం 1973 ప్రకారం ప్రభుత్వానికి స్వాధీనపరిచిన వ్యవసాయ/అర్బన్ సీలింగ్ భూముల వివరాల నమోదు పూర్తిస్థాయిలో పరిశీలన

➡ భూదానోద్యమం ద్వారా ఎన్ని ఎకరాల భూమి ప్రభుత్వానికి దాఖలు పడింది. అందులో ఎన్ని ఎకరాలకు రికార్డులు ఉన్నాయి.. లేని భూములకు ఎందుకు రికార్డులు నమోదు చేయలేదో ఆరా తీస్తారు. దేవాదాయ, వక్ఫ్ భూముల రికార్డులు క్షుణ్ణంగా తనిఖీ.

➡ పట్టాదారులుగా ఉండి చనిపోయిన వారికి సంబంధించిన రికార్డులు అప్‌డేట్ అయ్యాయా? వెబ్‌ల్యాండ్ పోర్టల్‌లో వాటి నమోదుపై పరిశీలన.

➡ పహణీల నుంచి చనిపోయిన వారి పేర్లు తొలగింపు, పెండింగ్‌లో ఉంటే అందుకు గల వివరాల సేకరణ. ప్రభుత్వ, ఇతర అసైన్డ్ భూములు కబ్జాలో ఉండి, చనిపోయిన వారి రికార్డుల అప్‌డేట్ జరిగింది. ఒకవేళ తొలగించని పక్షంలో అందుకుగల కారణాల నమోదు.

➡ వెబ్‌ల్యాండ్‌లో నమోదైన వివరాల్లో పట్టాదారు, అనుభవదారుడి కాలంలో తేడాలు ఉంటే గుర్తింపు. పూర్తిస్థాయి పరిశీలన అనంతరం వాటి సవరణ.

➡ గ్రామాల్లో చెరువుల సంఖ్య, చెరువుల శిఖం భూముల వివరాలు, ఒరిజినల్ రికార్డుల్లో ఉన్నాయా? లేదా అని విషయాల పరిశీలన. నాలా, పట్టాశిఖం భూముల వివరాలు పహణీలో నమోదు చేశారా? లేదా తనిఖీ.

➡ రెవెన్యూ క్లస్టర్‌లో వీఆర్ఓ కార్యాలయం ఉందా లేదా? లేకుంటే అందుకు గల కారణాల నమోదు.





దారి కనుక్కోండి

ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?

సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



నవ్వుల్ నవ్వుల్


వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!

మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!

వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?

మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!


వీరేందర్ : !!!!!!!!!!




ప్రతి వంద మందిలో..

ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్‌ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?


ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..



లైంగికత
మహిళలు - 52
పురుషులు - 48



మేని ఛాయ (స్కిన్ కలర్)
తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70



కంప్యూటర్
సొంతంగా కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93



జాతీయత
ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1




విద్య
కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99



హెచ్ఐవీ
(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)
సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99




అక్షరాస్యత
అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14




ఆహారం
స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నోళ్లు - 30
తినడానికి కొరత ఉండేవాళ్లు, కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరకనివాళ్లు - 50
పోషకాహారం లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించే వారు - 1

స్వేచ్ఛ
స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)



విద్యుత్‌
విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ▸ ....
2. లఆస్యం ▸ ....
3. మాదంప్ర ▸ ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000




జవాబులు

చెప్పగలరా? : సూచన జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

రంగులు దిద్దండి



బొమ్మ గీయండి



పదాలు కనుక్కోండి

M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT

‘ఫోర్బ్స్’ ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?


ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. **‘మ్యాన్ బుకర్ ప్రైజ్-2017’ ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?**
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. **ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన ‘మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో’ను రచించింది?**
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. **మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?**
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. **డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?**

ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారున్

5. **డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?**
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. **ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?**
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. **ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?**
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. **అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?**
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. **ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?**
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. **అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?**
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. **ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?**
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. **దేశంలోనే తొలిసారిగా ‘ఆన్ గో’ అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?**
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. **నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?**
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. **ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?**
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. **ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?**
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. **ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?**
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. **కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?**
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. **బెంగాల్ ప్రభుత్వం అందించే ‘మహానాయక్ సమ్మాన్-2017’ అవార్డు గ్రహీత?**
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. **‘ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021’కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?**
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. **దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?**
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. **'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?**
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. **కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో ‘రామన్ మెగసెసె’ అవార్డు పొందింది?**
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటౌ(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. **యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?**

ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ

24. **తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?**
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. **సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. **ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?**
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. **పనామ పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?**
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రిక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. **2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?**
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. **దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?**
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. **ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?**
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. **2017 జూలై 27న ‘సిమోర్గ్’ అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?**
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?**
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. **హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?**
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. **ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?**
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. **ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?**
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయుయు డి) ఇయాంగ్

36. **‘ఫోర్బ్స్’ ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?**

ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. **ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?**
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. **ప్రపంచంలోనే 100 శాతం ‘గ్రీన్ రైల్వే’గా ఇటీవల గుర్తింపు పొందినది?**
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. **2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?**
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్ (దక్షిణాఫ్రికా)

40. **‘హంబంటోటా’ పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?**
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

సింగరేణి కాలరీస్

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్- **బదిలీ వర్కర్ కేటగిరీ 1 (అండర్ గ్రౌండ్)** పోస్టుల భర్తీకోసం షెడ్యూల్డ్ తెగలకు చెందిన పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులను తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకించారు.
మొత్తం ఖాళీలు: 665
అర్హత: పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: పదోతరగతి స్థాయిలో నిర్వహించే రాత పరీక్ష ద్వారా
మాధ్యమం: తెలుగు
వేతనం: రోజుకి రూ.604.33
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 7 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
చిరునామా: జి. ఎం(పర్సనల్), ద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రిక్రూట్‌మెంట్ సెల్, కొత్తగూడెం కాలరీస్ - 507101, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా, తెలంగాణ.
వెబ్‌సైట్: www.scclmines.com

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్ ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్ స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in


జిటిబిహెచ్


న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these
2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these
3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these
4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these
5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these
6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these
7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700
8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these
9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these
10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.
Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travelled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km
2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$
3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
= 70 km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
= 72 km/hr
Speed of Train N $= \frac{285}{5}$
= 57 km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
= 90 km/hr
Speed of Train P $= \frac{315}{3}$
= 105 km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
= 54.28% » 54%
4. (2) Speed of Train M on Monday
= 72 km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
= 70 km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
= 64.28% » 64%
5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr
6. (1) By Alligation method
Mobile + 25% Laptop – 15%
+5%
[5–(–15)] = 20% [25 –5)] = 20%

Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000
7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
= 10 × 12 : 6 × 12 : 9 × 6
= 20 : 12 : 9
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900
8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
2 × 30 × 4 × 10 = 45 × 8 × d
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day
9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
= 4050
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000
